

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
సోమవారం | అక్టోబర్ 30 2023 | www.navatelangana.com



ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

- ప్రచార సరళి, ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించాలి
- నిఘా బృందాలకు కలెక్టర్ భారతి హెూలీకేరీ సూచన

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఎంతో బాధ్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హెూలీకేరీ సూచించారు. రాష్ట్ర శాసన సభ -2023 ఎన్నికలను పురస్కరించుకుని స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర నిఘా బృందాల అధికారులకు ఆదివారం రంగారెడ్డి జిల్లా, జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శిక్షణా తరగతులు నిర్వహించారు.

మిగతా 2లో...

శేరిలింగంపల్లి బీజేపిలో ఉత్కంఠ!

- ఏటు తేలని టికెట్ కేటాయింపు
- పోటీలో ముగ్గురు
- జనసేన పొత్తుతో సందిగ్ధత
- టికెట్ తమకే అంటున్న జనసేన
- అయోమయంలో నాయకులు, కార్యకర్తలు



నవతెలంగాణ - శేరిలింగంపల్లి

'ఎంకి పెండ్లి సుబ్బి చావుకు వచ్చింది' అన్న చందంగా తయారైంది శేరిలింగంపల్లి బీజేపి నేతల పరిస్థితి. శేరిలింగంపల్లి టికెట్ అధిష్టానం ఇంకా ఎవరికి కేటాయించకపోవడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ టికెట్ కోసం ఇప్పటికే ముగ్గురు పోటీ పడుతున్నారు. అయితే బీజేపి - జనసేన పొత్తులో భాగంగా జనసేన ఈ టికెట్ ఆశిస్తోంది. దాంతో ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. జనసేనకు టికెట్ కేటాయిస్తే ఇన్నేండ్లు పార్టీని నమ్ముకున్న తమ పరిస్థితి ఏంటనీ బీజేపీ ఆశావహులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శేరిలింగంపల్లి టికెట్ పంచాయితీ తేలాలంటే బీజేపీ మూడో జాబితా వరకు వేచి చూడాల్సిందే.

2లో...

ఇబ్రహీంపట్నం..చతుర్ముఖం?

- మూడు పార్టీల అభ్యర్థుల ఖరారు
- బీఆర్ఎస్ మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి
- బీజేపీ నుండి నోముల దయానంద్ గౌడ్
- తేలని సీపీఐ(ఎం) సీట్ల సర్దుబాటు బరిలో నిలిచేందుకు ఆ పార్టీ ప్రణాళిక
- మరో రెండు రోజుల్లో అభ్యర్థిని ప్రకటించే అవకాశం

8లో...

మనువాదుల చేతుల్లో రాజ్యాంగం విధ్వంసం

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ
- దళితులను భూమికి, విద్యకు, వైద్యానికి, సంపదకు దూరం
- అందకుండా పోతున్న రిజర్వేషన్లు
- ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ తక్షణ కర్తవ్యం
- ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ల అమలు చేయాల్సిందే
- డిసెంబర్ 4న చలో ఢిల్లీకి తరలిరావాలి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



మనువాదుల చేతుల్లో భారత రాజ్యాంగం విలువలు విధ్వంసమవుతున్నాయని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ ఆందోళన వ్యక్తం చేశారు. దళితులను భూమికి, విద్యకు, వైద్యానికి, సంపదకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అందకుండా పోతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ తక్షణ కర్తవ్యమని పిలుపునిచ్చారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అమలు చేయాల్సిందేనన్నారు. అందుకోసం డిసెంబర్ 4న చేపట్టనున్న చలో ఢిల్లీకి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో దళిథ్ సమ్మిట్ సదస్సు ఆదివారం నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సామేల్, వ్యవసాయ కార్మిక సంగం జిల్లా అధ్యక్షులు పి, అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కులవివక్షతను పెంచి పోషిస్తుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తుందని దుయ్యబట్టారు. విద్యా, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు. తెలంగాణలో మూడున్నర లక్షల కుటుంబాలకు సెంట్ భూమి లేదని చెప్పిన ప్రభుత్వం కేవలం ఆరు వేల కుటుంబాలకు పనికిరాని భూమిని పంపిణీ చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. సబ్‌ప్లాన్ చట్టం ఉన్న దాన్ని

మిగతా 2లో...

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



- బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి
- కడ్తాల్ మండలంలోని న్యామతాపూర్, మక్తమాధారంగ్రామాలలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

8లో...

రసవత్తరంగా తాండూరు రాజకీయాలు


- ప్రచారంతో దూసుకుపోతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి
- కాంగ్రెస్ అభ్యర్థిగా మనోహర్‌రెడ్డి, బీజేపీ నేతగా రమేష్‌కుమార్

5లో...

అసంతృప్తిలో కాంగ్రెస్ నేత జ్ఞానేశ్వర్

- కష్టపడిన వారికి దక్కని చోటు
- లాబీలు చేసే వారికే టికెట్లా ..?
- అయోమయంలో అనుచర వర్గం
- పోటీలో ఉంటారా..? వేరు కుంపటా..?

7లో...



'ఎన్ని' కళలు



నవాబుపేట : ప్రచారంలో భాగంగా బట్టలు ఇస్త్రీ చేస్తున్న చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య



నవాబుపేట : హోటల్‌లో పూరీలు వేస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య



వికారాబాద్ రూరల్ : వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు ఓటు వేయాలని వృద్ధుడిని కోరుతున్న ఎమ్మెల్యే సతీమణి సబితాఆనంద్

శేరిలింగంపల్లి బీజేపీలో ఉత్కంఠ!

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో దేశంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఈ సారి ప్రతిపార్టీకి ఈ ఎన్నికలు ఒక మైలు రాయిగా నిలవనుండడంతో అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నుంచి జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, ఆయన సతీమణి హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్‌లు వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. మరోనేత బండి రమేష్ కూడా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ నుంచి కూకట్‌పల్లి బరిలో ఉన్నా డు. అయితే బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ప్రచారం మొదలు పెట్టారు. ఇక మిగిలింది బీజేపీ, జనసేన పార్టీలు. ఈ పార్టీలు కలిసి పోటీచేయాలని నిర్ణయా నికి రావడంతో, ఇప్పటి వరకు బీజేపీ నుంచి టికెట్ బరిలో ఉన్న గజ్జల యోగానంద్, మొవ్వా సత్యనారా యణ, రవికుమార్ యాదవ్‌లు నువ్వా, నేనా అన్నట్లు అధిష్టానంపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చారు. ఒక్కసారి గా పొత్తులో భాగంగా జనసేనకు టికెట్ ఇస్తారు. టీడీపీ పోటీచేయదు అనే సంకేతాలు రావడంతో ఒక్కసారిగా టీడీపీ ఆశావహులు అయోమయంలో పడ్డారు. పైగా సెటిలర్ల ఓటర్లనే నమ్ముకున్న టీడీపీ నే తలు పోటీవద్దు, జనసే, బీజేపీ అభ్యర్థులకు మద్దతి వ్వాలి అనడంతో అసంతృప్తితో సైలెంట్ అయిపోయారు.

బీ ఫారం ఎవరికో.. ..

ప్రముఖ బిల్డర్‌గా ఉన్నా మొవ్వా సత్యనారాయణ టీడీపీ తరుపున 2009 లో ఎమ్మెల్యే గా పోటీ చేసి అతి తక్కువ మెజారిటీతో ఓటమి పాలయ్యారు. అప్పుడే పుట్టుకొచ్చిన లోక్ సత్తా పార్టీ, ప్రజారాజ్యం పార్టీలు టీడీపీ ఓట్లు చీల్చడంతో మొవ్వా ఓటమి చెందడానికి కారణమయ్యాయి. అనంతరం 2014లో మరోసారి టీడీపీ నుంచి పోటీలోకి మొవ్వాతో పాటు బండి రమేష్, అరేకపూడి గాంధీలు వచ్చారు. వేరే వేరే పార్టీల నుంచి ఎమ్మెల్యేలుగా పోటీచేసిన బండి రమేష్, మొవ్వాలను అప్పుడున్న టీడీపీ అధిష్టాన వర్గం వీళ్లిద్దరికీ నచ్చజెప్పి గాంధికి టికెట్ ఇవ్వడంతో గాంధీ గెలుపొందారు. టీడీపీలో తమకు ఎమ్మెల్యే గాంధీ తగిన గుర్తింపు ఇవ్వడం లేదని అప్పుడున్న టీఆర్ఎస్‌లో చేరారు. అక్కడ కూడా మొవ్వాకు సరైన గుర్తింపు లేదని బీజేపీలో చేరారు.

చిన్నప్పటి నుంచి ఆర్ఎస్ఎస్, బీజేపీ తో పాటు వివిధ హోదాల్లో పనిచేస్తు వస్తున్న గజ్జల యోగానంద్ గత 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయాడు. అప్పుడు శేరిలింగంపల్లి ఓటర్లకు కొత్త వ్యక్తి కావడం, పూర్తిగా ప్రజల్లోకి వెళ్లకపోవడం, టీడీపీ అభ్యర్థి బరిలో ఉండడంతో ఓటమి పాలయ్యాడు. కానీ ఈ సారి ఆలా కాదు. గత ఎన్నికలప్పటి నుండి కూడా ప్రజల్లో ఉంటూ, యోగానంద్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ, ప్రజల కష్టాలు తెలుసుకుంటూ నియోజకవర్గంలో మంచి పట్టు సాధించాడు. అనంతరం జరిగి న కార్పొరేట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్, ఆయన కొడుకు రవికుమార్ యాదవ్, అయన అనుచర గణంతోతో బీజేపీలో చేరారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీపడుతున్న ఈ ముగ్గురిలో ఎవరికి టికెట్ వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఇదిలా ఉంటే కొత్త అంశం తెర మీదికి వచ్చింది. బీజేపీ, జనసేన పొత్తులో ఉంటాయని తెలుస్తోంది. ఇందులో భాగంగా ఇటీవలె జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి చర్చలు జరిపారు. వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేయడం, సీట్ల సర్దుబాటుపై చర్చించారు. అయితే శేరిలింగంపల్లి టికెట్‌ను జనసేన కూడా ఆశిస్తోంది. తమకే సీటు కేటాయించాలని స్థానిక జనసేన నేతలు కోరుతున్నారు. దాంతో బీజేపీ నేతల్లో మరింత ఉత్కంఠ నెలకొంది. బీజేపీ నేతలు ఎన్నో ఏండ్లుగా ప్రజల్లో ఉంటూ తమకే టికెట్ వస్తుందని దీమాగా ఉన్నారు. ఇప్పుడు జనసేనతో పొత్తు కొత్త సమస్యను తెచ్చి పెట్టింది. ఈ పొత్తులో శేరిలింగంపల్లి టికెట్ ఎవరిని వరిస్తుందో తెలియాలంటే బీజేపీ మూడో జాబితా వచ్చే వరకు వేచి చూడాలి.

ఓటు నమోదుకు చివరి అవకాశం

- ఈ నెల 31 వరకు గడువు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రం లో సార్వత్రిక ఎన్నికలకు పచ్చజెండా ఊపడం తో ఇప్పటికే హడావుడి మొదలైంది. ఎన్నికల నిర్వహణకు ఓ వైపు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఓటర్ల నమోదు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై నిమగ్నమయ్యారు. అర్హులైన వారంతా ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు 18 ఏండ్లు నిండిన వారికి గత నెల 19 వరకు అవకాశం కల్పించి అక్టోబర్ 4న తుది జాబితాను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం కొత్త ఓటరు నమోదుకు మరో అవకాశం కల్పించింది. 18 ఏండ్లు నిండి ఇంకా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోని వారికి దరఖాస్తులకు ఈ నెల 31 వరకు అవకాశముంది. అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఓటు వేయాలనే ఉద్దేశంతో భారత ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది. ఓటు నమోదు చేసుకున్న వారికి ఈ శాసనసభ ఎన్నికల్లో ఓటేసే వీలు కల్పించింది. కొత్తగా నమోదు చేసుకునేవారు ఆన్‌లైన్ ద్వారానే నమోదు చేసుకోవాలి. గతంలో ఓటు నమోదుకు, మార్పులు, చేర్పులకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేసి దరఖాస్తులు స్వీకరించారు. ప్రస్తుతం అధికారులు సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉండడంతో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసే పరిస్థితి లేదు. దీంతో ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. మీసేవా కేంద్రాలు, ఆన్ లైన్‌లో ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. మార్పుచేర్పులు, తొలగింపులకు అవకాశం లేదు. సందేహాలకు 1950 టోల్‌కి కాల్ చేస్తే ఓటు నమోదు ఎలా చేసుకోవాలి? జాబితాలో పేరు ఉందా.. లేదా అనే వివరాలు తెలుసుకోవచ్చు.

జిల్లాలో మొత్తం ఓటర్లు..

జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో 3,369 పోలింగ్ కేంద్రాల్లో అక్టోబర్ 4న ప్రకటించిన ప్రస్తుత ఓటర్ల జాబితా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మొత్తం 310756 మంది ఓటర్లున్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో 5669876 మంది, మహేశ్వరం నియోజకవర్గంలో 517376 మంది ఉన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 552535 మంది ఉన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 698154 మంది ఉన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో మొత్తం 254050 మంది ఉన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 230785 మంది ఉన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో 225524 మంది ఉన్నారు.

ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రచార సరళి పరిశీలన, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించడం, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల వ్యయం విషయంలో ఎలక్షన్ కమిషన్ తెలంగాణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని నిఘా బృందాలు సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలని హితవు పలికారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, అన్ని పార్టీలు, అభ్యర్థుల పట్ల నిబంధనలకు అనుగుణంగా సమ దృష్టితో వ్యవహరించాలన్నారు. తమపట్ల వివక్షను ప్రదర్శించారనే ఫిర్యాదులు రాకుండా పక్కాగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితరబందాలకు సమకూర్చిన వాహనాలకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన పీటీజీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా నిఘా బృందాల పని తీరును కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయంలోనూ లైవ్ ఫీడింగ్ పరిశీలన ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న చెక్ పోస్టుల వద్ద పీటీజీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అనవసర ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, నగదును జప్తు చేసిన సందర్భాలలో తగు రీతిలో పంచనామా నిర్వహించి తప్పనిసరిగా రశీదులు అందించాలని ఆదేశించారు. అంతే కాకుండా తగిన ఆధారాలను చూపించి నగదును విడిపించుకునే వెసులుబాటు ఉంది అనే విషయాన్ని వివరించాలని, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్ కుమార్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ గురించి తెలియజేయాలని సూచించారు. ఆయా పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన రేట్ కార్డును అనుసరిస్తూ లెక్కింపు చేయాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా గ్రీవెన్స్ కమిటీ చైర్మన్, జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్‌కుమార్, నోడల్ అధికారులు వెంకటేశ్వర్‌రెడ్డి, ధాత్రి దేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మనువాదుల చేతుల్లో రాజ్యాంగం విధ్వంసం



(మొదటి పేజీ తరువాయి)

అమలు చేయడం లేదని దుయ్య బట్టారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ కార్పొరేషన్, సోషల్ వెల్ఫేర్ రంగాలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. భారత రాజ్యాంగంలో దళితులకు, గిరిజనులకు అనేక హక్కులు, చట్టాలు కల్పించారని వాటిని లేకుండా చేయడానికే భారత రాజ్యాంగ మార్పునకు బీజేపీ కుట్ర చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో జస్టిస్ పున్నయ్య కమిషన్ జీవోలను అమలు చేసి భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కులాంతర వివాహాలు చేసుకుంటున్నా జంటలకు రక్షణ కల్పించడానికి ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు డిసెంబర్ 4న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి వేలాదిగా దళితులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మస్కు ప్రకాష్ కారత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు చెన్నయ్య, మనోహర్, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు జంగయ్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం ఆనంద్, కె. బుచ్చయ్య, నానక్ నగర్ సర్పంచ్ పెద్దయ్య, కొత్తపల్లి ఉపసర్పంచ్ జగన్, జిల్లా కమిటీ సభ్యులు విరేశ్, వ్యకాస గణేష్, కాకి రమేష్, కృష్ణ, రాములు, మధు జంగయ్య, గిరి పాల్గొన్నారు.

ఓట్ల ముచ్చట్లు

ఎన్నికలట..

రానే వచ్చినైరా ఎన్నికలట
అరే ఐదేండ్లకోసారి తప్పదు ఆట
రాజకీయం అంటేనే బురుదల ఆట
అంధ్ల దుంకిన్నవంటే
బయటకు రావుర బేట
ఓటేసే దాకానేమో అయ్యా,
అవ్వ అంటడు
ఒక్కసారి గెలిసినాకా
ఎగిరి నిన్ను తంతడు
పదవులోచ్చేదాకనేమో
పదాలకు మొక్కుతడు
పదవి ఒచ్చినక్కనేమో
మోకాలు సుపుతాడు
ముసలోల్లకు పించినోచ్చే
ఉప్పు-పప్పు రేట్లు పెంచ్చే
రైతుబంధు చేతికొచ్చే
పంట ధరలు తగ్గవట్టే
వున్నోడు పెరగవట్టే లేనోడు తగ్గవట్టే
పైసలున్నోనికే పదవులు ఈయ్యవట్టే
- ' రానే వచ్చినైరా ఎన్నికలట'
వేలకొద్దీ పోస్టులు
వున్నాయని చెప్పవట్టే
కష్టపడి సదివిన కొడుకు
కండ్లముందు తిరగవట్టే
ఊర్లు బాగుజేస్తమంట్లు
హామీలు ఇయ్యవట్టే
పనికిరాని బంగులాలు
కట్టుకొని మురువవట్టే

- ' రానే వచ్చినైరా ఎన్నికలట'

అయ్యలారా అవ్వలారా
అక్కలారా అన్నలారా
చెల్లెలారా తమ్ములారా
ఓట్లువేసే జనులారా
లోచించే మీరు ఓటెయ్యండీ
మీ ఆకలి తీర్చేవారికి ఓటెయ్యండీ
ఓటుకిచ్చే నోటుకే మురిసిపోకండి
మీ పిల్లల భవిషత్తును గుర్తించండి
- శిరీష

రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కాటిక నరేష్



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని ఆదివారం చీపునుంతలకి చెందిన నూతన యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కాటిక నరేష్‌ను ఎన్నుకున్నారు. సీడబ్ల్యూసీ ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుం కిరెడ్డి రాఘవేందర్ రెడ్డి , కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా వైస్ చైర్మన్ బాలాజీ, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్ గౌడ్, కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అనిల్ గౌడ్, మండల కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేశ్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండ



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్, చీపునుంతలలో బురవెూని కేషమ్మ, మీసాల పెంటయ్య ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్, బాధితకుటుంబాలకు రూ,3 వేలు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ద్వారా రూ.3 వేల, ఉప్పల ట్రస్ట్ ద్వారా సర్పంచ్ బండి రఘుపతి ద్వారా రూ.3 వేలు అందజేశారు. సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవి కుమార్, వార్డు సభ్యులు గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఏకమవ్వాలి



- ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచాల భిక్షపతి

నవతెలంగాణ-షాద్‌నగర్

బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఏకమై ధర్మ సమాజ్‌ను గెలిపించాలని, తొంబై శాతం ఉన్న బహు జనులపై అగ్రకులాల పెత్తనం ఏంటని ధర్మ సమాజ్ పార్టీ షాద్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచాల భిక్షపతి అన్నారు. ఆదివారం షాద్‌నగర్ పట్ట ణంలో డీఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ అభ్య ర్థి భిక్షపతి మాట్లాడుతూ అగ్రవర్ణాల పార్టీలో పనిచేసే బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ధర్మ సమాజ్ పార్టీకి ఓటు వేసి గెలిపిం చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ నాయకులు రాకేష్, మల్లే ష్,చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్ర, నరేష్,రాజు, మల్లేష్, పాషా, శ్రీను, కొందుర్గు మండలం ప్రచారకమిటీ నాయకులు రవీందర్, సంజీవ, రాములు, అంజి, శివ, సతీష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



- మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- కొత్తపల్లిలో బీఆర్ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-యాచారం

కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కోరారు. ఆదివారం మండల పరిధిలోని కొత్త పల్లిలో బీఆర్ఎస్, బీజేపీల నుంచి 40 మంది రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఆయన మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగర బోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ అధికారం చేపట్టబోతుందని తెలిపారు. సీఎం కేసీ ఆర్ పాలనను ప్రజలంతా విస్మరిస్తున్నారని ఆరోపించారు. సోనియా గాంధీ ప్రకటించిన మేనిఫెస్టోను చూసి ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని రం గారెడ్డి తెలిపారు. కాంగ్రెసు గెలుపునకు కార్యకర్తలంతా సైనికుల్లా పని చేయాన్నారు. కొత్తపెల్లి నుంచి కాంగ్రెస్‌లో చేరిన పలువురిని ఆయన అభినం దించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, చిలుక మధుసూదన్ రెడ్డి, కొర్ర అరవిందు నాయక్, ముచ్చర్ల సంపత్, కొత్తపల్లి కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, పలువురు పాల్గొన్నారు.

'నిరుద్యోగ యువతకు జరిగిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి'



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ పట్టణంలో కొడంగల్ నియోజకవర్గ నిరుద్యోగ జేఏసీ సభ్యులు కలిసి 10 ఏండ్ల నుంచి నిరుద్యోగ యువతకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కోసం స్వచ్ఛందంగా ఏ రాజకీయ పార్టీ ప్రమేయమూ లేకుండా కొడంగల్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల్లో నిరుద్యోగులు ఒక ఉద్యమంలాగా ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేయడానికి తమ వంతు సంకల్పం తీసుకున్నామని నిరుద్యోగ జేఏసీ సభ్యులు భీమరాజు, భరత్, రామకృష్ణ, దేవి దాస్, గోపాల్, నరేష్, కృష్ణ, బాల్ రాజ్ లు తెలిపారు, కేసీఆర్ హఠావో నిరుద్యోగి బచావో అనే నినాదం తీసుకొని రాత్రి, పగలు అనే తేడా లేకుండా బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేయొద్దని నిరుద్యోగులకు చెబుతామని ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు.

కొడంగల్‌లో సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్



- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి
- డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

పట్టణంలో ఆదివారం డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కొడంగల్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి పురవీధుల గుండా తిరుగుతూ యాదగిరి, తాండూర్, హైదరాబాద్ రోడ్డులలో కొడంగల్ పట్టణ చివరి వరకు కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నమ్మకాన్ని కల్పించేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఓటర్లకు నచ్చిన అభ్యర్థులను ఎన్నుకునేందుకు ప్రశాంత వాతావరణం కల్పించేందుకు కవాతు నిర్వహించామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టిని సరించినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని పార్టీల ప్రతినిధులు ఎన్నికల నియామావళిని పాటించి ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాలన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులకు, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలన్నారు. కొడంగల్, దౌల్తాబాద్, బోంరాస్ పేట్ మండలాలలో 18 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి వాటికి ప్రత్యేక బందో బస్తు నిర్వహిస్తామన్నారు. అంతరాష్ట్ర చెక్ పోస్టలు రెండు, జిల్లా చెక్ పోస్టులు మూడు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూ.50 వేల కన్నా ఎక్కువ నగదు ఉంటే వాటికి సరైన పత్రాలు చూపించాలన్నారు. మద్యం, గుడుంబా లాంటివి సరఫరా చేయకూడదని సూచించారు. కార్యక్రమంలో సీఐ రాములు, కొడంగల్ ఎస్సై భరత్ రెడ్డి, దౌల్తాబాద్ ఎస్సై రమేష్ కుమార్, బోంరాస్ పేట్ ఎస్సై శంకర్ పాల్గొన్నారు.

వ్యక్తిగత విమర్శలతో గెలుపొందలేరు

- మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతల ఫైర్
- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను కమల్ హాసన్ అంటూ సంభోదించడంపై వెల్లువెత్తిన దుమారం
- కాంగ్రెస్ గెలిస్తే 30 మంది ఎమ్మెల్యేలు అంటూ విమర్శలు
- షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరో తెలియక ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని వ్యాఖ్య



నవతెలంగాణ-కొత్తూరు

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నటుడు కమలహాసన్ వంటి వాడని దశావతారం సినిమాలో ఆయన 10 పాత్రలు పోషిస్తే అంజయ్య యాదవ్ 11వ అవతారం అంటూ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి శనివారం పెంజర్ల గ్రామంలో చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. వ్యక్తిగతంగా అంజయ్య యాదవ్‌ను తులనాడటంపై ఆ పార్టీ నేతలు భగ్గుమన్నారు. ఆదివారం కొత్తూరు పురపాలక కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెసత్యనారాయణ, లింగం నాయక్, కళ్లెం నరసింహారెడ్డి, వడ్డే బాలయ్య, దామోదర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, యువజన విభాగం మండలాధ్యక్షుడు కడల శ్రీశైలం, జైపాల్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంజయ్య యాదవ్ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలుపొందారని వయసులో పెద్దవాడు.. అన్నీ చక్కబెట్టడం వీలుకాకపోవచ్చు.. ఇందులో ఆయన కుమారులు తోడుగా నిలిచారే తప్ప ఏనాడు అధికార దర్పం ప్రదర్శించ లేదన్నారు. కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి ఎవరో తేల్చుకోలేక నియోజకవర్గ ప్రజలు సతమతం అవుతున్నారని, మీరు అధికారంలోకి వస్తే 30 మంది ఎమ్మెల్యేలు తయారవుతారని విమర్శించారు. కాంగ్రెస్ గెలిస్తే ఎవరికి వారు ప్రాంతాలను విభజించుకుని పాలించే దుస్థితి వస్తుందన్నారు. వీర్లపల్లి శంకర్ వెంట 4 ఏండ్లు పనిచేసిన వారంతా కొత్త నీరు రాకతో వెనక్కి వెళ్లి పోయారని, ప్రస్తుతం సభ వేదికలపై ఉన్న వారిని చూస్తే జాలేస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఓడి బీఆర్ఎస్‌లోకి వచ్చిన నువ్వు నాడు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పనితనంపై గొప్పగా పొగిడావని గుర్తుచేశారు. మొన్న మంత్రి కేటీఆర్ ముందు ఒకలా.. నిన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇంటికి రాగానే ఇంకోలా మారిపోయిన మీ మనస్తత్వాన్ని గమనిస్తే నిన్ను మించిన మహానటుడు మరెవరూ లేరని తెలుస్తుందన్నారు. అసలు కాంగ్రెస్‌ను వీడి బీఅర్ఎస్‌లోకి ఎందుకు వచ్చావో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్లావో మీకే తెలియాలి అంటూ..వ్యాఖ్యానించారు. ఇకనైనా ప్రతాప్ రెడ్డి తన మాట తీరును మార్చుకోవాలని. వ్యక్తిగత విమర్శలకు వెళితే బిఆర్ఎస్ కార్యకర్తల ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీమ్ భరత్
- కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-మొయినాబాద్

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీమ్ భరత్ అన్నారు.శనివారం పార్టీ



ప్రచార కార్యక్రమంలో చిన్న మంగళారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పుల్లగూర్ల గోపాల్ రెడ్డి, ఆడేం విజయరాం రెడ్డి, నాగులపల్లి నారాయణ, వడ్డే నర్సింలు భీమ్ భరత్ చేతుల మిదిగా పార్టీ కండువా కప్పుకున్నారు.అభ్యర్థి విజయానికి తమ వంతు కృషి చేస్తామని శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
రంగారెడ్డి
సోమవారం | అక్టోబర్ 30 2023 | www.navatelangana.com

దండుమైలారం నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 30మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రవనమోని మల్లీశ్వరిజంగయ్య, నాయకులు జగన్నాథం, ఐలేష్, భాష, సీనియర్ నాయకులు కృష్ణ, జగదీశ్, డాక్టర్ లింగం తదితరులున్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-కందుకూరు



కారు గుర్తుకు ఓటు వేసి సబితమ్మను గెలిపించాలని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కొలను విఘ్నేశ్వర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరు సబితమ్మ. సబితమ్మ గెలిస్తేనే మహేశ్వరం నియోజకవర్గం మరింత అభివృద్ధి అవుతుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మన్నె జయేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు సామ మహేందర్ రెడ్డి, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, మండల యూత్ జనరల్ సెక్రెటరీ నల్లి శ్రీధర్ ముదిరాజ్ పాల్గొన్నారు.



ఎన్నికలప్పుడే కాంగ్రెస్ నాయకులు కనిపించేది

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి
- గ్రామ గ్రామాన గులాబీల ప్రచారహోరు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఎన్నికలప్పుడే కాంగ్రెస్ నాయకులు ప్రజలకు కనిపిస్తారని, మళ్లీ ఐదేండ్ల వరకు మళ్లిచూడరని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. తులేకలాన్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో గురించి వివరించారు. కాంగ్రెస్ నాయకులకు పైరవీలు తప్ప ప్రజల బాధలు పట్టవన్నారు. మాయమాటలు, అబద్దాలు, ఆర్భాటాలతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తారని విమర్శించారు. వారికి ప్రజలే కాక వారి కార్యకర్తలు కూడా దూరమయ్యారని, అందుకే ఎన్నికలు రాగానే ఆ పార్టీ, ఈపార్టీల నుండి వెతుక్కుంటారని దుయ్యబట్టారు. అరవై ఏండ్ల తమ పాలనలో చేయలేని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో చేసి చూపిందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు, మంచినీళ్ల కష్టాలు, రోడ్ల దుస్థితి ఎట్లుండెనో ప్రజలు మరిచిపోలేదన్నారు. సుస్థిరమైన కేసీఆర్ పాలనలో తెలంగాణలో వ్యవస్థలు ఒక్కొక్కటిగా గాడిన పడుతున్నాయని చెప్పారు. కరువు నేల పచ్చని పంటపొలాలు, ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు ఒక్క తెలంగాణలోనే సాధ్యమయ్యాయని ఆయన వివరించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసారని చెప్పారు. తన సొంత నిధులు వెచ్చించి యువతకు ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ ఇప్పించి 1096 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా వెన్నంటి నిలిచారని కొనియాడారు. ధర్మయుద్ధంలో ప్రజలు, ఎలప్పుడు మంచివారి పక్షానే నిలబడతాడన్నారు. అభివృద్ధి, సంక్షేమ పరంపర కొనసాగేలా కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ నాగమణి, ఉపసర్పంచ్ రాజిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మెన్ రవీందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గుజ్జ యాదగిరి, కార్యదర్శి జగదీశ్, మాజీ సర్పంచ్ బీరప్ప, మాజీ ఎంపీటీసీ బండ అంజయ్య, బోడ సత్యం, అంజన్, వెంకటేష్, రాజు, బిట్టు, నర్సింహ పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి

మల్లాపూర్ సర్పంచ్ చిర్రా సాయిలు

నవతెలంగాణ-కొత్తూరు

అభివద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మల్లాపూర్ సర్పంచ్ చిర్రా సాయిలు అన్నారు. మాజీ సర్పంచ్ బాలశివరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి జోరుగా ఇంటింట ప్రచారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందని అన్నారు. షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి బహుమతిగా ఇస్తామని అన్నారు. గడప గడపకు కాంగ్రెస పార్టీ ఆరు ఉచిత గ్యారెంటీలను ప్రజలకు వివరించామని, కాంగ్రెస్ పార్టీపై ప్రజల నుండి అద్భుతమైన స్పందన వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసే మోసాలను ప్రజలు గ్రహించాలని ఈసారి తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కేసీఆర్ ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులకు అండగా ఉంటా

- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఆమనగల్ పట్టణంలో వికలాంగుల ఆత్మీయ సమ్మేళనం
- కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వికలాంగులు

నవతెలంగాణ-ఆమనగల్





వికలాంగులకు అండగా ఉంటానని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్ పట్టణంలో రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షులు ఆవుల వెంకటేష్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని వికలాంగులు ఆదివారం కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక లక్ష్మీ గార్డెన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ తదితరులు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వికలాంగుల సంక్షేమానికి పెద్దపీట వేసి వారిని అన్నివిధాలా ఆదుకుంటామని అన్నారు. ముఖ్యంగా అన్ని రంగాల్లో వికలాంగుల రిజర్వేషన్ ల కోసం చట్టసభల్లో ప్రస్తావించి న్యాయం జరిగే విధంగా చూస్తామని వారు హామీ ఇచ్చారు. అదేవిధంగా అన్ని మండలాల్లో ఇంటర్ నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేస్తామని చెప్పారు. అంతకు ముందు ఆమనగల్ పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం నుంచి లక్ష్మీ గార్డెన్ వరకు ద్విచక్ర వాహనాలు, ఆటోలతో వికలాంగులు శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి మాధవి, ఎంపీపీ అనిత విజయ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మండల అధ్యక్షులు తెలగమల్ల జగన్, జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి శంకర్, రాష్ట్ర నాయకులు సాజిద్ అలి, నియోజకవర్గం అధ్యక్షులు వెంకటయ్య, ఆయా మండలాల అధ్యక్షులు చెన్నకేశవులు, మల్లేష్, సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం, అలీం, నాసర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గర్మీ పండగ

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని పడకల్ గ్రామంలో గ్యార్మీ పండుగ ఉత్సవాలను ముస్లింలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముస్లిం మత పెద్దల సమక్షంలో గ్యార్మీ పండుగ వేడుకలు కోలాహలంగా జరిగాయి. ముస్లిం సోదరులు స్థానిక దర్గాలో పెద్దఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, డప్పు సన్నాయి వాయిద్యాల మధ్య గ్రామ పురవీధుల్లో నిర్వహించిన గ్యార్మీ జెండా ఊరేగింపులో గ్రామ పెద్దలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పడకల్ సర్పంచ్ రమేష్, వార్డ్ మెంబర్స్ మురళీధర్ రెడ్డి, బురమోని శ్రీశైలం యాదవ్, అత్తెపు, పాండుయాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీశైలం, చోటి విజయ్, ఎజ్జాస్, కలీల్, అప్సర్, జహ్గీర్, అప్సేన్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.



పట్లూర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని పట్లూర్‌లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ విజయం కోసం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ఇందిర అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షులు జి.అశోక్, ఉప సర్పంచ్ మోహిజ్, మైనార్టీసెల్ ప్రెసిడెంట్ షఫీ, మాజీ ఎంపీటీసీ రవి, మాజీ ఎంపీటీసీ అంజయ్య, నాయకులు కే. మోహన్, బాలేష్, జీవన్, లాజర్, నర్సిములు, గఫార్, మాణిక్యం, పాపయ్య, కోట పాండు, ఆనంద్, నారాయణ మంగలి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

'సీఎస్పీ నియామకానికి దరఖాస్తు చేసుకోవాలి'



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని ఖమ్మంనాచారంలో ఎస్బీఐ ఆధ్వర్యంలో నియమించే కస్టమర్ సర్వీస్ ప్రొవైడర్ (సీఎస్పీ) నియామకానికి సోమవారం సాయంత్రం 5 గంటలలోపు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆ గ్రామ మహిళా సంఘాల్లో సభ్యులైన ఇంటర్ విద్యార్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ పరిజ్ఞానమున్న 18 ఏండ్లు నిండిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాటు మహిళా సమాఖ్య కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

రసవత్తరంగా తాండూరు రాజకీయాలు







- ప్రచారంతో దూసుకుపోతున్న ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
- కాంగ్రెస్ అభ్యర్థిగా మనోహర్ రెడ్డి, బీజేపీ నేతగా రమేష్ కుమార్

నవతెలంగాణ-తాండూరు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాండూరు నియోజకవర్గంలో ఎన్నికల రాజకీయాలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రఅసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యాయి నవంబర్ 30న తెలంగాణలో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 3 నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, నవంబర్ 13న నామినేషన్‌ల పరిశీలన నవంబర్ 15న నామినేషన్‌ల ఉపసంహరణ నవంబర్ 30న ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంతో తాండూరు నియోజకవర్గంలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. అధికార బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రచారంతో దూసుకుపోతున్నారు. నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమాలతో ఎమ్మెల్యే వర్గీయుల్లో జోష్ మరింత పెరిగింది. ఈసారి రోహిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఎమ్మెల్యే వర్గీయులు దీమా వ్యక్తం చేస్తున్నారు. తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా బుయ్యని మనోహర్ రెడ్డి ఖరారు కానున్నారు. బీజేపీ అభ్యర్థిగా రమేష్ కుమార్ దాదాపు ఖరారు కానున్నారు. తాండూరు పట్టణ కేంద్రంలో బలమైన నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ కాంగ్రెస్‌లో ఢిల్లీలో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్ ఠాగూర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆర్బిఎల్ కంపెనీ నిర్వాహకులు పొయ్యని శ్రీనివాస్ రెడ్డి కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరిద్దరూ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నారు. తాండూరు నియోజకవర్గంలో బీజేపీలో చేరిన నాయకులు లక్ష్మారెడ్డి, మురళీకృష్ణ గౌడ్ సైలెంట్ అయ్యారు. బీజేపీలో రమేష్ కుమార్ టికెట్టు వస్తున్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గంలో రోహిత్ రెడ్డి ఇదివరకే నియోజకవర్గంలోని తాండూరు మున్సిపల్ 4 మండలాల్లో శంఖారావ సభలను విజయవంతం చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు ఇదివరకు దూరంగున్న 2 గ్రూపులు కలిసిపోయాయి. నియోజకవర్గంలో ఇప్పటివరకు బీజేపీ ఎలాంటి కార్యక్రమాలూ నిర్వహించిన సందర్భాలు లేవు. నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మాత్రం తమదైన శైలిలో ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశాయి. నియోజకవర్గం ప్రజలు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి.

6 గ్యారంటీలతో పేదల జీవితాల్లో వెలుగులు

- డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి
- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంజనేయులు ముదిరాజ్
- టీఆర్ఆర్ గెలుపునకు ఇంటింటి ప్రచారం





నవతెలంగాణ-కుల్కచర్ల

కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలతో నిరుపేదల జీవితాలలో వెలుగులు నిండుతాయని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బోలుసని భీంరెడ్డి, మండలాధ్యక్షుడు అంజనేయులు ముదిరాజ్ అన్నారు. ఆదివారం మండలం పీరంపల్లిలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలుచేసే 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ హామీ ఇచ్చిందంటే అమలుచేసి తీరుతుందన్నారు. పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతకాయల జంగయ్య ముదిరాజ్, భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు ఐలగారి కృష్ణయ్య, వెంకటయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌లోకి మైనార్టీ నాయకులు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ మైనారిటీ నాయకులు జనాబ్ మతీన్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది యూత్ సభ్యులు, యువనాయకులతో కలిసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మహిపల్ యాదవ్, సయ్యద్ గౌస్, కృష్ణ గౌడ్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

యాలాలలో ఊపందుకున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

- బీఆర్ఎస్ ప్రభుత్వానికి మూడోసారి, పైలెట్‌కు రెండోసారి ఎమ్మెల్యేగా పట్టం కట్టడం ఖాయం



నవతెలంగాణ-యాలాల

మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఆదివారం మండలంలోని ఎన్కేపల్లి, పేర్కంపల్లి, పేర్కంపల్లి తండా, జుంటిపల్లి, గోరేపల్లి, విశ్వనాథ్‌పూర్, జక్కేపల్లి, గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సి. రవీందర్ రెడ్డి, యాలాల సింగిల్ విండో చైర్మన్ గుర్రాల సురేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు సిద్రాల శ్రీనివాస్, సింగల్ విండో వైస్ చైర్మన్ వడ్డె రాములు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ అనంతయ్య ముదిరాజ్, ఏఎంసీ డైరెక్టర్ వెంకట్, యువ నాయకులు కె. గణేష్‌లు బృందాలుగా ఏర్పడి ఇంటింటికి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అందిన అభివృద్ధి ఫలాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా, రోహిత్ రెడ్డిని రెండోసారి బంపర్ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో సర్పంచులు బి. వెంకట్ రెడ్డి, సత్యమ్మ అశోక్ కుమార్, సాయమ్మ, నారాయణమ్మ యాదవ రెడ్డి, జయమ్మ, బి.జె. ఈశ్వరమ్మ ఉపసర్పంచ్‌లు నాయకులు ముక్తిపాడు శ్రీనివాస్ గౌడ్, ఎడ్లకాడి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.



అన్ని వర్గాల సంక్షేమం కోరేది బీఆర్ఎస్సే..



- ఎమ్మెల్యే సతీమణి సబితానంద్



నవతెలంగాణ-వికారాబాద్ రూరల్

అన్ని వర్గాల ప్రజల సంక్షమం కోరేది బీఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సతీమణి సబితానంద్ అన్నారు. మండలం పరిధిలోని కొటాలగూడ, లాల్ సింగ్ తండాలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ.. నేరుగా లబ్ధిదారులకే స్వరాష్ట్ర ఫలాలు అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభు త్వానికి సపోర్ట్ చేస్తూ, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

మహేష్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

- మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గోపాల్ గౌడ్



నవతెలంగాణ-దోమ

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ పరిగి నియోజకవర్గంలో కొప్పుల మహేష్‌రెడ్డి అన్నను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గోపాల్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు చేసిన అభివృద్ధి పనులే మళ్లీ గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో గడపగడపకూ తిరుగు తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ పార్టీ మేని ఫెస్టో పత్రాలను పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నట్లు తెలిపారు. స్థానికులు సీఎం కేసీఆర్ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎన్ని కల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తామని ఎమ్మెల్యే మహేష్ రెడ్డికి ఓటు వేస్తామని మహేష్ రెడ్డి సారథ్యంలోనే పరిగి నియోజకవర్గంలో అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతాయాన్నారు.

స్నేహితుడి కోసం తోటి స్నేహితులు స్నేహస్తం



నవతెలంగాణ-శంకర్పల్లి

ఆపదలో ఉన్న స్నేహితుల కోసం తోటి స్నేహితులు ఎల్లకాలం అండగా ఉంటామని సంతోష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్, బక్కయ్య తెలిపారు. శంకర్పల్లి మండలంలోని మాలింగపురం 1998-1999 చెందిన 10వ తరగతి విద్యార్థులు స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. అలంకాని గూడ గ్రామానికి చెందిన మిత్రుడు విక్రమ్ రెడ్డి (40) ఇటీవల కాలంలో మృతి చెందడంతో అతని భార్య సునీత ఇద్దరు ఆడ పిల్లలు అనాథలు కావడంతో విక్రం రెడ్డి 10వ తరగతి విద్యార్థుల మిత్ర బృందం సుమారు 40 మంది స్నేహితులు విక్రమ్‌రెడ్డి పిల్లలైనా ఆడపిల్లలపై ఇద్దరి పైన 1,40,000 వారి కుటుంబ ఉపాధికి భార్యకు 2 కుట్టుమిషన్లు అందించారు. మిత్ర బృందం మాట్లాడుతూ..తన మిత్రుడు విక్రమ్‌రెడ్డిలా ఎవరూ అఘుత్యానికి పాల్పడకూడదన్నారు. ఏమైనా సమస్య లుంటే మిత్రులకు తెలియజేస్తే తమవంతు సహకారంగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, జయమ్మ, వనమాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ 6
వికారాబాద్
సోమవారం | అక్టోబర్ 30 2023 | www.navatelangana.com

మంత్రిని కలిసిన రాష్ట్ర ఆరెకటిక సంఘం అధ్యక్షులు హాకింకారి సురేందర్



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక సంఘం అధ్యక్షులు హాకింకారి సురేందర్, మంత్రి హరీష్ రావును ఆదివారం హైదరాబాదులో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వారి డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఆరెకటిక కులానికి అన్ని విధా లుగా ఆదుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్, జహంగీర్, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్, నాగరాజు తదితరులున్నారు.

శేరిలింగంపల్లి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-చందానగర్

కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ మైనారిటీ నాయకులు జనాబ్ మతీన్ సుమారు 200 మంది యూత్ సభ్యులు, యువ నాయకులతో కలిసి ఆదివారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మహిపాల్ యాదవ్, సయ్యద్ గౌస్, కృష్ణ గౌడ్, నాయీమ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి బీజేపీ నాయకులు



- బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మైలారం రాఘవులు గౌడ్
- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-కొత్తూరు

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌కు చెందిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మైలారం రాఘవులు గౌడ్ బీజేపీ సభ్యత్వానికి రాజీనామా చేసి ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు పార్టీలో మైలారం సిద్దేశ్వర గౌడ్, చింతగింది గణపతి గౌడ్, పసలాది నరసింహులు గౌడ్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ చింతకిది రాజేందర్ గౌడ్, చేగూరు మాధవరెడ్డి, వెంకటపురం నాగరాజు, అమలాపురం నరసింహ, చేగిరి శ్రీనివాస్ రెడ్డి, మొగిలిగిద్ద భాస్కర్, పట్నం చంద్రయ్య, కందాడ జంగయ్య, ప్రకాష్, గోవర్ధన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు ..

శేరిలింగంపల్లిలో ఎగరేది కాంగ్రెస్ జెండానే



- కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం మియపూర్ సితార గ్రాండ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో టీపీ సీసీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి వినయ్ రెడ్డి, కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, కర్షక విభాగం అధ్యక్షులు అన్వేష్ రెడ్డిలతో కలిసి అయన మాట్లాడుతూ.. గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనారు. నాయకులు మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తెచ్చే నాయకుడు జగదీశ్వర్‌గౌడ్ అని, ఆయనను గెలిపించి తీరుదామన్నారు. ఆహెజ్ ఖాన్, నర్సిం హా గౌడ్, నల్లా సంజీవ రెడ్డి, వీరేందర్ గౌడ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు రేణుక, భరత్ గౌడ్, మహిపాల్ యాదవ్, నగేష్‌నాయక్, యువజన నాయకులు రా జన్, తిరుపతి అరుణ, హబీబ్, సాజిద్, నర్సింహాగౌడ్, జహంగీర్, హమీద్, రవి, యువజన కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని దాదాపూర్ తండాలో కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 6 గ్యారంటీ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలందరికీ డీసీసీ అధ్యక్షులు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పెరుగుతోన్న ప్రజాదరణ

- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఆదివారం టాకురాజుగూడలో భారీ చేరికలు





నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి నియోజకవర్గంలో రోజురోజుకూ కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాదరణతో పార్టీ నాయకులు రెట్టింపు ఉత్సాహంతో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఆదివారం ఉదయం కడ్తాల్ మండలంలోని టాకురాజుగూడ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ మండలాధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్ ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్ తదితరుల సమక్షంలో పార్టీలో చేరారు. కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలకు మంచి స్పందన లభించిందని అందులో భాగంగానే నియోజకవర్గంలో ఉన్న ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. తనకు కాంగ్రెస్ టికెట్ కేటాయించిన నాటి నుంచి నిత్యం చేరికల పరంపర కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు హన్యానాయక్, యాదగిరిరెడ్డి, జహంగీర్ అలీ, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పిన కేసీఆర్‌కు మైనార్టీలు బుద్ధిచెప్పాలి



- ముస్లిం మైనార్టీ నాయకుల పిలుపు
- బీఆర్ఎస్ కార్యకర్తలకే మైనార్టీ బంధు
- 20 ఏండ్లు నుండి అసంపూర్తిగా షాదీఖాన

నవతెలంగాణ-ఆమనగల్

12 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని మాట తప్పిన కేసీఆర్‌కు మైనార్టీలు తగినబుద్ధి చెప్పాలని ముస్లిం మైనార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఆమనగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడారు. ఎన్నికల సమయంలో ముస్లిం మైనార్టీలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల్లో ఏఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదని వారు ఆరోపించారు. మైనార్టీబంధు పథకాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలకు తప్ప ఇతరులకు ఎవరికి ఇచ్చారో పార్టీ పాలకులు గుర్తించాలన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముస్లిం మైనార్టీల జీవితాలు మరింత దుర్భరంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ హయాంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ఇటీవల వైఎస్ఆర్ సీపీతో పాటు వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరినట్టు వారు తెలిపారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌తో సహా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని వారు చెప్పుకొచ్చారు. సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు యండి ఖాదర్ ఖాద్రీ, యండి గౌస్ మైనొద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యంఏఖలీల్, యంఏఖాదర్, యండి షర్ఫద్దీన్ ఖురేషి, యండి మజీద్ ఖురేషి, యంఏ రహీం, బాబా, నిరంజన్, తయ్యబ్, గౌస్, ఫరీద్, అలీం, నాసర్, జహంగీర్, జహంగీర్ ఖురేషి, సలీం, కరీం, బాబా, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

111జీవో సడలింపుపై ఇచ్చిన హామీని నెరవేర్చిన సీఎం

- చేవెళ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పి. కార్తీక్ రెడ్డి






నవతెలంగాణ-శంకర్పల్లి

111 జీవో సడలింపు పై ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కింది దక్కిందని చేవెళ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పి. కార్తీక్ రెడ్డి అన్నారు. శంకర్‌పల్లిలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్యతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నేతృత్వంలో చేవెళ్ల నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందిందని, అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి యాదయ్యను మూడోసారి గెలిపించాలని తెలిపారు. 111 జీవో సడలింపుపై ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్నికల అనంతరం జోన్ల ఏర్పాటు జరుగుతుందని,అన్ని రకాల అనుమతులు వస్తాయని అపోహలు వద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 111 జీవో మళ్ళీ తెస్తామని రేవంత్ రెడ్డి తెలుపుతున్నారని అనేక గ్రామాలకు గుదిబండగా మారిన ఈ జీవో వల్ల నష్టపోయిన ప్రజలు, రైతులు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ టాప్‌గా నిలిచిందని కార్తీక్ రెడ్డి తెలిపారు.

చేవెళ్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య మాట్లాడుతూ.. షాబాద్ పరిశ్రమల అడ్డాగా మారిందని, శంకర్‌పల్లిలో రైలు కోచ్ ఫ్యాక్టరీ, నవాబుపేటలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వస్తున్నాయని అన్నారు.111 జీవోపై ప్రజలకు అనుకూల నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ శ్వేతా పాండు రంగారెడ్డి, మండల, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కావలి గోపాల్, వాసుదేవ్ కన్నా, మిర్జాగూడ, మహారాజ్‌పేట్, గోపులారం, పొద్దుటూరు, గాజులగూడ, లక్ష్మారెడ్డి గూడా, గ్రామాల సర్పంచులు రవీందర్ గౌడ్, దోసాడ నరసింహారెడ్డి, గోపారం శ్రీనివాస్, ఏనుగు నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీలు నాగేందర్, యాదగిరి, మేఘన సంజీవరెడ్డి, ప్రవళిక వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ పాపారావు, కురుమ వెంకటేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, రాఘవేందర్ రెడ్డి, సురేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

అసంతృప్తిలో కాంగ్రెస్ నేత జ్ఞానేశ్వర్

- కష్టపడిన వారికి దక్కని చోటు
- లాబీలు చేసే వారికే టికెట్లా..?
- అయోమయంలో జ్ఞానేశ్వర్ వర్గం
- పోటీలో..ఉంటారా..? వేరు కుంపటా..?
- జ్ఞానేశ్వర్‌తోనే ప్రయాణం అంటున్న అనుచర వర్గం



నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ శాసన సభ జరపోయే ఎన్నికల్లో నోటి కాడి అన్నం ముద్ద దురమైనంత పని అయింది. ఇటీవలే రెండో లిస్టులో రాజేంద్రనగర్ టికెట్‌ను అదిష్టానం ప్రకటించడంతో నియోజకవర్గంలో అసంతృప్తి జ్వాలాలు వినిపిస్తున్నాయి. రాజేంద్రనర్ కాంగ్రెస్ టికెట్ బొర్రా జ్ఞానేశ్వర్‌కు రాకపోవడంతో రాజేంద్రనగర్ నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు అయోమయంలో పడ్డారు. ప్రధానంగా గండిపేట్ మండలంలోని అనుచర వర్గం ఆసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మూడు సంవత్సరాల నుంచి జ్ఞానేశ్వర్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశారు. మూడు సంవత్సరాల పాటు పార్టీ క్యాడర్‌ను కాపాడుకుంటూ వచ్చారని అనుచరవర్గం చెబుతున్నారు. దీంతో పాటు ప్రభుత్వం చేపడుతున్న అక్రమాలపై పోరాడారు. శంషాబాద్‌లో జరుగుతున్న భూఅక్రమాలపై ఇంటి పన్నులను తగ్గించాలని పెద్ద ఎత్తున పోరాటం చేశారు. నియోజక వర్గంలో విలువైన భూముల వేలం వంటి కార్యక్రమాలపై వ్యతిరేకంగా నాయకులతో కలిసి పోరాటం చేశారు. ఆరు నెలల క్రితం శంషాబాద్, రాజేంద్రనగర్, గండిపేట్ మండలాల్లో హత్ సే హత్ జోడో యాత్ర పేరుతో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున తమకే టికెట్ వస్తుందన్న ధీమాతో కాంగ్రెస్ తరుపున జోరుగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన మొదటి లిస్టులోనే జ్ఞానేశ్వర్‌కు టికెట్ వస్తుందని అనుచర వర్గం ధీమా వ్యక్తం చేశారు. అయితే మొదటి లిస్టులో నియోజక వర్గ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో రెండో లిస్టులో తప్పకుండా పేరు వస్తుందని అనుచర వర్గం ఆశలు పెట్టుకున్నారు. తీరా రెండో లిస్టులో కాంగ్రెస్ సీటు వేరే వాళ్లకు ప్రకటించడంతో జ్ఞానేశ్వర్ వర్గం అయోమయంలో పడింది. అంతకుముందు నియోజక వర్గంలో రెండు సార్లు జ్ఞానేశ్వర్‌నే ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దింపారు. అయితే మూడు సారి టీడీపీ పొత్తు వల్ల రాజేంద్రనగర్ నియోక వర్గంలో కాంగ్రెస్‌కు అవకాశం రాలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ టికెట్లు కేటాయించాలని నిర్ణయం రావడంతో తప్పకుండా జ్ఞానేశ్వర్‌కు టికెట్ వస్తుందని ఆశలు పెట్టుకున్నారు. రెండో లిస్టులో వేరే వారికి టికెట్ కేటాయించడంతో జ్ఞానేశ్వర్ వర్గం అయోమయంలో పడింది. పోటీల్లో ఉంటారా.. వేరు కుంపటా ..అన్న రాజకీయంగా నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. టికెట్ ఇచ్చిన నాయకుడికి సపోర్ట్ చేస్తారా...లేదా ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారా అన్నది తెలియాల్సి ఉంది. తనకు టికెట్ ప్రకటించకపోవడంతో జ్ఞానేశ్వర్ పూర్తిగా ఇంటికే పరిమితం అయ్యారు. అయన వర్గం వచ్చిన వారితో పలకరింపులు చేస్తున్నారు. తమదారి ఎటు ఉంటుందని నాయకులు సలహాలు చేస్తున్నారు. ప్రస్తుతం వారితో ఎలాంటి నిర్ణయం చెప్పడం లేదని, జ్ఞానేశ్వర్‌తోనే మా దారి అంటూ నేతలు చెబుతున్నారు. బీజేపీ అభ్యర్థి ఖారారు కాకపోవడంతో ఆ పార్టీ ప్రచారానికి దూరంగా ఉంది. రాజేంద్రనగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ తరుపున జ్ఞానేశ్వర్‌కు టికెట్ దక్కకపోవడంతో తమ అనుచరవర్గం అయోమయంలో పడింది.



'కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం'

నవతెలంగాణ-శంకర్పల్లి

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సతీమణి పామేన జ్యోతి భీమ్ భరత్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం శంకర్పల్లి మున్సిపల్ లోని 13,14,15 వార్డులలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎలా అభివృద్ధి జరుగుతుందో ఎన్ని పథకాలు వస్తాయో ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ తోనే బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికలలో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అన్నారు. తన భర్త అయినా పామేన భీమ్ భరత్‌ను చేవెళ్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటును చేయి గుర్తుకు ఓటు వేసి తన భర్తను అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, శంకర్పల్లి మండల మున్సిపల్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, వై. ప్రకాష్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి, నాయకులు తౌఫిక్ సర్తాజ్, బల్వంత్ రెడ్డి, కాశెట్టి మోహన్, ప్రశాంత్ ,శ్రీధర్ గౌడ్, అస్లాం, మోహన్ రెడ్డి, రంపాల్, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

డెంగ్యూ వ్యాధితో మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ అనుష కుమార్తె మృతి



నవతెలంగాణ-శంకర్పల్లి

డెంగ్యూ వ్యాధితో శంకర్పల్లి మున్సిపల్ లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ అనుష కుమార్తె అశ్విని (16)ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందింది. వారం రోజుల నుంచి డెంగ్యూ వ్యాధితో బాధపడుతుండగా తాండూరులో ఆస్పత్రిలో చూపించగా అక్కడ బాగు కాకపోవడంతో హైదరాబాదులోని లంగర్ హౌస్ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందింది. అశ్విని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతుంది. తన కూతురు చనిపోవడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

బీఆర్ఎస్‌ను ఆదరించాలి

- ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు భరత్‌రెడ్డి
- గ్రామగ్రామాన గడపగడపకు బీఆర్ఎస్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత మంచిరెడ్డి కిషన్ రెడ్డికి ఓటేసి మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించాలని ఎంపీటీసీల ఫోరం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు భరత్‌రెడ్డి కోరారు. గ్రామగ్రామాన ఆదివారం ఇ.ంటింటి ప్రచారం చేయాలని పార్టీ పిలుపు మేరకు తుర్కగూడ, కప్పాడు గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్ళీ అధికారంలోకి వస్తే ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయనున్నదో మ్యానిఫెస్టో ద్వారా వివరించారు. మరింత అభివృద్ధిని ముందుకు తీసుకుపోయేందుకు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో



మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏనుగు బుచ్చిరెడ్డి, సర్పంచ్ కత్తుల పవిత్ర కుమార్, ఉపసర్పంచ్ ఏనుగు నరేందర్ రెడ్డి, నాయకులు వరికుప్పల సురేష్, సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు వెంకటేష్ గౌడ్, రాజేందర్ రెడ్డి, నాయకులు అవ జంగయ్య, విఘ్నేశ్వర్, రాజు, శేఖర్, యాదగిరి, జలేందర్, రాజశేఖర్ రెడ్డి, భాను, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి సిద్దేంకి

- వంశీ చందర్ రెడ్డి సమక్షంలో చేరిక
- ఆయన బాటలోనే సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి
- అసంతృప్త నేతలతో మంతనాలు జరుపుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఎన్నికల ముందు పార్టీ ఫిరాయింపుల ప్రారంభమయ్యాయి. ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి నేతల కప్పదాట్లు కొనసాగుతున్నాయి. అందులో భాగంగానే అధికార బీఆర్ఎస్ పెద్ద అంబర్‌పేట మున్సిపల్ అధ్యక్షులు, కౌన్సిలర్ సిద్ధెంకి కృష్ణారెడ్డి కారు దిగారు. హస్తం గూటికి చేరారు. ఆయనను పార్టీలోకి ఆహ్వానిస్తూ ఏఐసీసీ కార్యదర్శి వంశీ చందర్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఆ మరుక్షణమే అదే ప్రాంతానికి చెందిన మరో నాయకులు సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు అలకబూనిన పలువురు నాయకులను మల్‌రెడ్డి రంగారెడ్డి కలుస్తున్నారు. ప్రచారానికి కలిసి రావాలని కోరుతున్నారు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీ కార్యక్రమాలకు ఆటంకాలు కల్పించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవవరిస్తున్నందున ఆయనను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసింది. బీఆర్ఎస్ పార్టీలోని ఒకరిద్దరూ మధ్యలో ఉన్న భూతగాదాలను ఆసరా చేసుకుని పార్టీని వీడారని ఆ పార్టీ వర్గాలు మండిపడుతున్నాయి. అయినా పెద్ద అంబర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల్లో బీఆర్ఎస్ పార్టీకి నష్టమేమీ లేదని ఆ పార్టీ నేతలు ప్రకటిస్తున్నారు. ఎన్నికల ముందు ఇంకెన్ని చిత్రాలు చూడాల్సి వస్తుందో.



దళితులను అన్నింటికీ దూరం చేస్తున్న మనువాదులు

- రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణకు డిసెంబర్ 4న చలో ఢిల్లీ
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య పిలుపు




నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి


76 ఏండ్ల స్వాతంత్ర భారత దేశంలో నేటికీ దళితులు అంటరానితనం, కులవివక్ష, దాడులు, హత్యలు లైంగికదాడులకు గురవుతూనే ఉన్నారని, కేంద్రంలో పరిపాలన చేస్తున్న మతోన్మాద, మనువాద బీజేపీ ప్రభుత్వం నేటికి దళితులను భూమికి, విద్యకు, వైద్యానికి, సంపదకు దూరం చేస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. కేవీపీస్ జిల్లా కార్యాలయం వికారాబాద్‌లో దళిత సమ్మిట్ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్, గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు, తదితరల ఆంశాలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమారపు రవి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య హాజరై మాట్లాడారు.. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కుల వివక్షతను పెంచిపోషిస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సమస్యలను ప్రవేటుపరం చేస్తూ విద్యా, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో వేలాది ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు కాలీ ఉన్న ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర లక్షల కుటుంబాలకు సెంట్ భూమి లేదని చెప్పిన ఈ ప్రభుత్వం కేవలం 6000 కుటుంబాలకు పనికిరాని భూమిని పంపిణీ చేసి చేతులు దులుపుకున్నదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో సబ్ ప్లాన్ చట్టం ఉన్న దాన్ని అమలు చేయడం లేదన్నారు. డిసెంబర్ 4న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో వేలాదిగా దళితులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షులు నర్సింలు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ నాయక్, ఎం.వెంకట్రాములునాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి అక్బర్, వై.సతీష్ వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ నాయకులు సత్యయ్య, రఘురామ్, శేఖర్, రాజు, ఆనంద్, లాలయ్య పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం..చతుర్ముఖం ?

ఇబ్రహీంపట్నం నియోజవర్గం మొదట కాంగ్రెస్ పార్టీకి బలమైన స్థానం. ఆ తర్వాత సీపీఐ(ఎం) కంచుకోటగా మారింది. పొత్తులు, రాజకీయ పరిస్థితులతో ఆ తర్వాత టీడీపీ పాగా వేసింది. ఇక రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా టీడీపీ జెండానే ఎగిరింది. టీడీపీ నుంచి గెలిచిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి రాజకీయ పరిణామాల నేపథ్యంలో 2015లో బీఆర్ఎస్ గూటికి చేరారు. 2018 ఎన్నికల్లో గులాబీ పార్టీ నుంచి బరిలోకి దిగి మరోసారి గెలిచి హ్యాట్రిక్ అందుకున్నాడు. ఇందులో ప్రధానంగా నాలుగు మున్సిపాలిటీలు, మండలాలున్నాయి. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలు వస్తుండగా, ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం, పెద్దఅంబర్‌పేట, యాంజాల్ మున్సిపాలిటీలున్నాయి. ఇక ఇక్కడ 3,10,756 మంది ఓటర్లున్నారు. నియోజకవర్గానికి 17సార్లు ఎన్నికలు (1983 బైపోల్‌తో కలుపుకొని) జరగగా 8సార్లు కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. 1957నుంచి 1967 ఎన్నికల వరకు ఎంఎన్ లక్ష్మీ నర్సయ్య హ్యాట్రిక్ విజయం సాధించాడు. ఇక అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీకి తిరుగులేకుండా ఉంది. తర్వాతి పరిణామంలో సీపీఐ(ఎం)కు కంచుకోటగా మారింది.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి







- మూడు పార్టీల అభ్యర్థుల ఖరారు
- బీఆర్ఎస్ మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి
- బీజేపీ నుండి నోముల దయానంద్ గౌడ్
- తేలని సీపీఐ(ఎం) సీట్ల సర్దుబాటు బరిలో నిలిచేందుకు ఆ పార్టీ ప్రణాళిక
- మరో రెండు రోజుల్లో అభ్యర్థిని ప్రకటించే అవకాశం

సిట్టింగ్ ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఇక్కడ మంచి గుర్తింపే ఉంది. ఈయన 2009,2014, 2018 మూడు పర్యాయాలు విజయం సాధించాడు. రెండు సార్లు 2009, 2014లో టీడీపీ నుండి పోటీ చేసి గెలుపొందిన ఆయన తర్వాత 2015లో బీఆర్ఎస్‌లో చేరి 2018లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) తరుపున పోటీ చేసి గెలుపొందారు. అయితే ఈ సారి సీటును తన కొడుక్కు ఇవ్వాలని కోరినా.. రాష్ట్ర రాజకీయ పరిణామాల రిత్యా మరోసారి మంచిరెడ్డి కిషన్‌రెడ్డికే మొగ్గు చూపింది. అయితే 2018 ఎన్నికల్లో 376 స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. గత కొంత కాలంగా సీపీఐ(ఎం), కాంగ్రెస్ మధ్య, తరువాత సీపీఐ(ఎం) వర్సెస్ టీడీపీగా సాగింది. తరువాత టీడీపీ వర్సెస్ కాంగ్రెస్‌గా ఉన్న రాజకీయం రానురాను బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా మారింది. 2018 ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్‌ను టికెట్ కోరగా అధిష్టానం నిరాకరించి మహాకూటమిలో భాగంగా టీడీపీ అభ్యర్థి సామ రంగారెడ్డికి టికెట్ ఖరారు చేసింది. దాంతో ఇక చేసేది లేక మల్‌రెడ్డి రంగారెడ్డి బీఎస్పీ పార్టీ నుంచి పోటీ చేశాడు. మల్‌రెడ్డి రంగారెడ్డి మాత్రం 376 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. కాంగ్రెస్ టికెట్ ఇవ్వకున్నా గట్టి పోటీ ఇచ్చాడు. కాగా ఈ సారి కాంగ్రెస్ పార్టీ మల్‌రెడ్డి రంగారెడ్డికి టికెట్ కేటాయించడంతో మంచిరెడ్డి తన గెలుపునకు విస్తతంగా పర్యటిస్తున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి

ఒకప్పుడు కాంగ్రెస్‌కు పట్టున్న స్థానంగా నియోజకవర్గం రానురాను సీపీఐ(ఎం), టీడీపీ, బీఆర్ఎస్ చేతిలోకి వెళ్లిపోయింది. ఇక్కడ 8సార్లు విజయం సాధించిన కాంగ్రెస్‌కు మంచి కేడర్ ఉన్నా నడిపించే నాయకుడు లేక చీలిపోతోంది. టికెట్ వస్తేనే పార్టీ లేకుంటే లేదు అన్నట్లుగా ఆ పార్టీ నాయకుల పరిస్థితి మారింది. దాంతో క్యాడర్ స్వతహాగా అదే పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారు. ఇదిలా ఉంటే ఆ పార్టీలో ఎమ్మెల్యేల సంఖ్య అధికంగానే పెరిగింది. వాటిలో గ్రూపులు తారా స్థాయికి చేరాయి. ఇక చివరగా కాంగ్రెస్ రెండో జాబితాలో మల్‌రెడ్డి రంగారెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది.

బీజేపీ అభ్యర్థి దయానంద్ గౌడ్

ఈ నియోజకవర్గంలో బీజేపీ కూడా ఆయా ఎన్నికల్లో పోటీ చేస్తూనే ఉంది. పెద్ద అంబర్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్ నియోజక వర్గాల్లో బీజేపీ కొంత ఓటింగ్‌ను కలిగి ఉంది. ఇక ఈ టికెట్ కోసం నలుగురు నేతలు మాజీ ఎంపీ భూర నర్సయ్యగౌడ్, కొత్త అశోక్‌గౌడ్, నోముల దయానంద్ పోటీ పడ్డారు. వీరిలో నోముల దయానంద్ గౌడ్‌ని వరించింది. ఆయన ఇప్పటికే నాయకులందరినీ కలుస్తున్నారు.

తేలని వామపక్షాల సీట్లు

కాంగ్రెస్, వామపక్షాల సీట్ల సర్దుబాటు ఇంకా తేలలేదు. చర్చలు సాగుతున్నాయి. వామపక్షాల ఆశిస్తున్న సీట్లలో కాంగ్రెస్ తమ అభ్యర్థులను ప్రకటించింది. ఈ తరుణంలో చర్చలు విఫలమైతే ఇబ్రహీంపట్నం బరిలో సీపీఐ(ఎం) పోటీ చేసే అవకాశాలున్నాయి. సీపీఐ(ఎం)కు ఇబ్రహీంపట్నంలో బలమైన ఓటు బ్యాంక్ కలిగి ఉంది. ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టించనుంది. ఆదివారం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మీడియా సమావేశంలోనూ ప్రకటించారు. తాము భద్రాచలం, పాలేరు, వైరా, మిర్యాలగూడ, ఇబ్రహీంపట్నం స్థానాలను కోరామని, వాటిలో వైరా, మిర్యాలగూడ ఇచ్చేందుకు అంగీకరించినా ఆ స్థానాల్లో కూడా పేచీ పట్టిందన్నారు. అందుకుని ఈ నెల 31న జరగనున్న రాష్ట్ర కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నామన్నారు. కాంగ్రెస్ దిగిరాకుంటే పోటీ చేసే అవకాశాలున్నాయి. ఇబ్రహీంపట్నం బరిలో కూడా నిలవనుంది. దాంతో ఇబ్రహీంపట్నంలో చతుర్ముఖ పోటీ అనివార్యమయ్యే అవకాశాలున్నాయి.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి







- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి
- కడ్తాల్ మండలంలోని న్యామతాపూర్, మక్తమాధారం గ్రామాలలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కల్వకుర్తి అసెంబ్లీ అభ్యర్థి జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కడ్తాల్ మండలంలోని న్యామతాపూర్, మక్తమాధారం గ్రామాలలో ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జైపాల్ యాదవ్, గోలి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్ల అన్ని రంగాల్లో వెనుకబడిన తెలంగాణ రాష్ట్రం నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో దేశానికే అన్నం పెట్టే ఆదర్శవంతమైన రాష్ట్రంగా అవతరించిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఆసరా పాటకు పింఛన్లు, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, రైతు బీమా రైతు బంధు తదితర పథకాలతో పేద ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని వారు చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే, గోలి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, సర్పంచ్లు రవీందర్ రెడ్డి, ముద్వెంటి సులోచన సాయిలు, కృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్, మంజుల చంద్రమౌళి, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు జోగు వీరయ్య, బీఆర్ఎస్ నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా, కృష్ణయ్య, జంగయ్య, గుర్క రాజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్ పట్టణంలో ఎన్నికల ప్రచారం

జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ఆమనగల్ పట్టణంలోని 9,11వ వార్డులలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జైపాల్ యాదవ్‌ను మరోసారి గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా పంపాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తోట గిరి యాదవ్, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, జహంగీర్, సైదులు గౌడ్, కొమ్ము ప్రసాద్, చలిచీమల సతీష్, వడ్డెమోని శివకుమార్, వస్పుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.





ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

- ఎస్టీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు

నవతెలంగాణ-షాద్‌నగర్

కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకపోతున్నారని రాష్ట్ర ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్ రఘు అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరికైనా మాట్లాడే హక్కు ఉందని మా నాయకులు మీరు చేస్తున్న అక్రమాల గురించి మాట్లాడడం తప్ప అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు ఎలాంటివి నెరవేరలేదని అన్నారు. దళిత బంధు ఎంతమంది పేద దళితులకు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. అంతేకాకుండా బీసీ బందు ఎంతమంది పేద బీసీలకు ఇచ్చారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు తప్ప పేదలకు ఎవరికి కూడా పథకాలు అందలేదని అన్నారు. కాంగ్రెస్ ఎప్పుడు ఎలాంటి హామీలు ఇచ్చినా నెరవేరుస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందని అన్నారు. అనంతరం పీసీసీ సభ్యులు బాబర్ ఖాన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఎలాంటి వాగ్దానాలను అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్, కొంకళ్ల చెన్నయ్య, రాజు నాయక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డివి బ్లాక్‌మెల్, అవినీతి రాజకీయాలు

- నేనెక్కడ భూ కబ్జాలు చేశానో చెప్పాలి
- కాంగ్రెస్ నాయకులు చర్చకు ఎవరైనా సిద్ధమేనా..?
- రేవంత్ రెడ్డికి దమ్ముంటే నా సవాల్‌ను స్వీకరించాలి
- తాండూరు టికెట్ ఎంతకు అమ్మావో చెప్పాలి
- కాంగ్రెస్ పథకాలు బోగస్, బూటకం
- బీఆర్ఎస్ సంక్షేమ పథకాల రద్దుకు కుట్ర
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బ్లాక్ మెల్, అవినీతి రాజకీయాలు చేస్తున్నారని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విమర్శించారు. ఆదివారం తాండూరు పట్టణంలో నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. శనివారం తాండూరు పట్టణ కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తాను భూ కబ్జాలకు పాల్పడినట్లు, రూ.100 కోట్లకు అమ్ముడుపోయినట్లు చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డివి నిరాధార ఆరోపణలు చేశారన్నారు. తాండూరులో తాను చేసిన అభివృద్ధిపై చౌరస్తాలో అయినా, గుడిలో.. మసీదులో అయినా, ఎక్కడికైనా చర్చకు వచ్చేందుకు సిద్ధమని కాంగ్రెస్ నాయకులకు ఎవరికైనా చర్చలకు వచ్చేందుకు దమ్ముందా అన్నారు. తప్పుడు ఆరోపణలు చేసిన రేవంత్‌రెడ్డి గతంలో ఓటుకు నోటు కేసులో ఇరుక్కుని.. ఇప్పుడు నీతి మాలిన మాటలు చెప్పడం విడ్డూరమన్నారు. ఈ ఎన్నికల్లో కూడా తాండూరు కాంగ్రెస్ టికెట్లను అమ్ముకున్నారని ఆరోపించారు. తాండూరు నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి టికెట్టును కూడా అమ్మారని, ఈ సీటును ఎంతకు అమ్ముకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి సమర్పించిన అఫిడవిట్ లో రూ. 1.74 కోట్ల ఆస్తులు చూపిస్తే.. మూడు నెలల కాలంలోనే ఎంపీ ఎన్నికల్లో ఆ ఆస్తులు రూ.3.65 కోట్లకు ఎలా పెరిగిందని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డిపై గెలవాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు వొట్టి బోగస్ బూటక పథకాలన్నారు. ఆరు గ్యారెంటీలకు వారంటీ లేదన్నారు. కర్ణాటకలో అమలు చేయకపోవడంతో తిరుగుబాటు ప్రారంభమయ్యిందన్నారు. కర్నాటక గెలుపు పేరుతో తెలంగాణలో మోసం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు.



తెలంగాణను అంధకారంలోకి నేట్టేందుకు కాంగ్రెస్ నాయకులు కుట్ర చేస్తున్నారన్నారు. గ్యారెంటీ లేని వారెంటీ పథకాలను నమ్మొద్దన్నారు. తెలంగాణ సర్కారు రైతు బంధు కింద ఎకరాకు రూ. 8 వేలు అందిస్తుంటే కాంగ్రెస్ ప్రకటించిన రైతు భరోసా కింద యేడాదికి రూ.15 వేలు మాత్రమే అందిస్తామని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను అందరు గమనించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలను రద్దు చేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టే కుట్రలను చేస్తోందన్నారు. తాండూర్ నుండి పోటీ చేసేందుకు వచ్చిన కులకచ్ల ప్రాంతానికి చెందిన మనోహర్‌రెడ్డి తాండూరు ప్రాంతానికి చేసిన సేవ ఏమిటో చెప్పాలన్నారు. పారాషూట్ నాయకులను తాండూరు ప్రజలు నమ్మరన్నారు. తాండూరుకు డబ్బుల సంచులతో వచ్చిన నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తు చిత్తుగా ఓడించి బీఆర్ఎస్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆశలతో కాంగ్రెస్‌లోకి పోయిన నాయకులు తిరిగి వస్తామంటే పార్టీలోకి స్వాగతిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, శ్రీశైల్‌రెడ్డి, నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, కౌన్సిలర్ వెంకన్న గౌడ్, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్‌లోని గాంధీనగర్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ కొడంగల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మహేష్, కృష్ణ, అరుణ్, నర్సింలు, కాంత్, రమేష్, వెంకటయ్య, సాయికిరణ్ ఉన్నారు.

1992-93 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరుట్ల 1992–1993 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సింధూర హోటల్ కర్మన్ ఘాట్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ కలిశారు. గత జ్ఞాపకాలను గుర్తు చేశారు. అందరూ ఎంతో సంతోషంగా గడిపారు. భవిష్యత్‌లో చేయాల్సిన విషయాలపై కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా గురువులను సన్మానించారు. అందరికీ జ్ఞాపకంగా మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురువులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



యువకులు క్రీడలో రాణించాలి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- ముగిసిన పటేల్‌గూడ ప్రీమియర్ లీగ్ నాల్గో సీజన్
- విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-ఆదిభట్ల

యువకులు క్రీడల్లో రాణించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి సూచించారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని యంపి పటేల్ గూడలో క్రికెట్ పటేల్ గూడ ప్రీమియర్ లీగ్ (పిపిఎల్) నాల్గో సీజన్ ఆదివారం ముగిసింది. నెల రోజులుగా ఈ టోర్నీ నిర్వహిస్తున్నారు. ఆదివారం ఫైనల్‌లో సన్ రైసర్స్ హైదరాబాద్ వర్సెస్ బ్యూ ఇండియన్ టీం తలపడ్డాయి. ఇందులో సన్ రైసర్స్ హైదరాబాద్ టీం విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజం అన్నారు. జిల్లా, రాష్ట్ర, రంజీ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడాకారుడు జాన్సన్ మాట్లాడుతూ ఎమ్‌కేఆర్ ఫౌండేషన్ ద్వారా యువతను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, యువ నాయకుడు ప్రశాంత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ శ్రీధర్, శివ, వీక్కి, కృష్ణ, నరేష్, బీఆర్ఎస్ నాయకులు పొట్టి ఐలయ్య, కొప్పు జంగయ్య , పాశం రవి, నారని సుధాకర్ గౌడ్, పాతూరి రాజేష్, యువకులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని చీపునుంతల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీసాల పెంటయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. పార్టీ నాయకుడు, మండల మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ ఈ విషయం తెలుసుకొని బాధిత కుటుంబానికి రూ.మూడు వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలంగౌడ్, వెంకటయ్య, చారి, బోయ నరసింహ, కటికే శ్యామ్లల్, జంగయ్య కుమార్, ఒంకారి సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.



మరోసారి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ మెతుకు సబితాఆనంద్



నవతెలంగాణ-బంట్వారం

-మరొక సారి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను ఆశీర్వదించాలని ఆయన సతీమణి డాక్టర్ మెతుకు సబితాఆనంద్ కోరారు. ఆదివారం కొటాలగూడ, లాల్‌సింగ్ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మద్యం, నాటు సారా ఈ విక్రయిస్తే చర్యలు

- ఎస్సై మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-తాండూరు రూరల్

అక్రమ మద్యం. నాటు సారా తయారుచేసిన, విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవని కరణ్‌కోట ఎస్సై మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం తాండూరు మండలం రాంపూర్ మీది తండాలో తనిఖీలు నిర్వహించారు. సారా తయారు చేసే బట్టిని ధ్వంసం చేశారు. అలాగే ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడు పుల్యా నాయక్‌పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేదే లేదన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి, పోలీసులకు సహకరించాలన్నారు.



శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్



నవతెలంగాణ-చందానగర్

శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం మియపూర్ సితార గ్రాండ్ హెూటల్ లో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ శేరిలింగంపల్లి కోఆర్డినేటర్ వినయ్‌రెడ్డి, రఘునందన్ రెడ్డి, మహిపల్ యాదవ్, హమీద్‌మియా, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, మహిళ మైనారిటీ కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా గాంధీని గెలిపించుకుంటాం

● మాదాపూర్, గచ్చిబౌలి డివిజన్లలో కాలనీ అసోసియేషన్ తీర్మానం



నవతెలంగాణ-మియాపూర్

శేరిలింగంపల్లి నియోజక ఎమ్మెల్యేగా తిరిగి గాంధీని గెలిపించుకుంటామని మాదాపూర్, గచ్చిబౌలి డివిజన్‌లోని పలు కాలనీ అసోసియేషన్ల ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. తనకు మద్దతు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబా, బీఆర్ఎస్ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుంట్ల శ్రీనివాస్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి బీసీ ఐక్య వేదిక మద్దతు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్‌కు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక సభ్యులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న, శేరిలింగంపల్లి అధ్యక్షులు రమేష్‌లు జగదీశ్వర్‌గౌడ్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ అభ్యర్థికి టికెట్ కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. ఆయనకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ నాయకులు ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, తిరుపతి, ప్రధాన కార్యదర్శి సురేందర్, యాదయ్య, కిట్టు యాదవ్, రాగం దయా కర్‌యాదవ్, రామకృష్ణ, పి.యాదయ్య మహిళ అధ్యక్ష, కార్యదర్శులు సరోజిని అమ్మ వెంకటమ్మ, వీరేశంగౌడ్, విద్యార్థి జేఏసీ చైర్మన్ శ్రీరామ్ యాదవ్, పుల్లయ్యగౌడ్, సత్యం, ఈశ్వరయ్యగౌడ్, నరసింహ యాదవ్, తిరుమలేష్ యాదవ్, రక్తపు జంగంగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం వెళ్లిన కేవీపీఎస్ నాయకులు

నవతెలంగాణ-తలకొండపల్లి

ఇబ్రహీంపట్నం పాషా-నరహరి స్మారక భవనంలో నిర్వహించిన దళిత సమ్మిట్ జిల్లా సదస్సుకు మండలంలోని నాయకులు వెళ్లారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ చెన్నయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం దళితులను పట్టించుకోవడం లేదన్నారు. దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తలకొండపల్లి మండల నాయకులు నరసింహ, కాలే, శ్రీశైలం కష్ణయ్య, అశోక్, కిరణ్, విష్ణు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మరోసారి ఆదరించండి

● ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేశాను కాబట్టే మిమ్మల్ని ఓట్లు అడగడానికి వచ్చానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ గ్రామం రాజరంజిత్‌కాలనీలో గుండ్ల రాజిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించినట్టు తెలిపారు. నాలుగు మున్సిపాలిటీలను రూ.వంద కోట్లతో అభివృద్ధి చేసుకున్నట్టు వివరించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో నీటి సమస్యను అధిగమించడానికి రూ.16 కోట్లతో ఓవర్ హెడ్ నీటి ట్యాంక్ లను నిర్మించామని వివరించారు. తమనను మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కందాడ ముత్యంరెడ్డి, కౌన్సిలర్ కళ్యాణ్‌నాయక్, బ్యాంక్ డైరెక్టర్లు జక్క రాంరెడ్డి, సామ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, నాయకులు రొక్కం శేఖర్ రెడ్డి, నారని శేఖర్‌గౌడ్, పోలిశెట్టి ప్రేమ్ కుమార్, వెంకటరెడ్డి, కాలనీ అధ్యక్షుడు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా



● ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం వికారాబాద్ మున్సిపాలిటీలోని బూరుగుపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు, బీఆర్ఎస్ మెనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏండ్ల నుంచి విద్యుత్ సమస్యను పరిష్కరించినట్టు తెలిపారు. తమను మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పుష్పలత రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు పి. అనంతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

అశేష ప్రజాదరణతో స్వాగతం పలికిన అనంతగిరిపల్లి

అనంతగిరిపల్లిలో ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. తనను గెలిపించాలని కోరారు. అంతకుముందు అశేష ప్రజాదరణతో ఎమ్మెల్యేకు ప్రజలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎల్ పుష్పలత రెడ్డి, వి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ భరత్, నాయకులు గోపాల్, వంగూరు రాము, అంజయ్య, న్యాయవాది రమేష్ నాయక్ పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి టికెట్ బీజేపీకే దక్కుతుంది

● మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

● సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను నమ్మొద్దు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి టికెట్ బీజేపీకే దక్కుతుందని, సోషల్ మీడియాలో వస్తున్న కథకాలను ఎవరూ నమ్మొద్దని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు. ఆదివారం కొండాపూర్ డివిజన్‌లో గల మసీద్ బండ లోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ టికెట్టు పొత్తులలో జనసేన పార్టీకి పోతుంది అంటూ ఫేక్ వార్తలు అందిస్తూ కార్యకర్తలను, నాయకులను అయోమయానికి గురి చేయడం సమంజసం కాదని, దీన్ని తీవ్రంగా ఖండించాలని కోరారు. తప్పకుండా నూటికి నూరు శాతం శేరిలింగంపల్లి నియోజకవర్గ టికెట్టు భారతీయ జనతా పార్టీకి కేటాయిస్తారని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్‌కు శేరిలింగం పల్లి టికెటు లభిస్తుందని అసెంబ్లీలో అడుగు పెడతారని తెలిపారు. రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీసీ ముఖ్యమంత్రి ప్రకటన పట్ల హర్షం



నవతెలంగాణ-మాడ్గుల

రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటించడం పట్ల ఆ పార్టీ మండల శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల సూర్యాపేటలో జరిగిన బహిరంగ సభలో అమిత్ షా వెల్లడించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు పెద్దయ్య యాదవ్, కాసుల వెంకటేష్, దండు శ్రీను, రామ్ కిషన్, పల్లేటి జగన్, కాటంగౌడ్, మహాదేవ శర్మ, సత్యం, శ్రీను, మధు, శ్రీకాంత్, ఈరమళ్ళ శ్రీను, రఘుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంప్ అభినందనీయం

● జపాల్ సర్పంచ్ సయ్యద్ నహీదా రావుఫ్



నవతెలంగాణ-మంచాల

వినీత్ వెద్ ఆయుర్వేద్ సంస్థ ద్వారా గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయం అని జపాల్ సర్పంచ్ సయ్యద్ నహీదా రావూఫ్ అన్నారు. అదివారం మండల పరిధిలోని జపాల్ గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. పలువురికి ఆరోగ్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెల్త్ క్యాంప్ నిర్వహించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవా లని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ వికేశ్, సలహాదారులు స్వర్ణ లత, గ్రామస్తులు నోముల కృష్ణ, తదితరులు అన్నారు.



రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వెంకటేశ్వర్ల గౌడ్



నవతెలంగాణ-మాడ్గుల

కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు, కల్వకుర్తి తాలూకా అభివృద్ధి కమిటీ చైర్మన్, సుద్ధపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ కాంగ్రెస్ లో చేరారు. టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వెంకటేశ్వర్లుగౌడ్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రేవంత్‌రెడ్డి వెంకటేశ్వర్లుగౌడ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో నా గర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, ఎంపీపీ గౌరవరం పద్మా రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొత్త పాండు గౌడు, బ్రాహ్మణపల్లి సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ జంగయ్య, మాజీ సర్పంచ్లు గాజమోని యాదయ్యగౌడ్, నారాయణగౌడ్, పురుషోత్తంరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు దేవయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్లు బాలమోని వెంకటయ్య గౌడ్, కొప్పుల జగన్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దళపతిగౌడ్ పాల్గొన్నారు.

బండ్లగూడలో బీఆర్ఎస్ ప్రచారం



- అరెమైసమ్మకు ప్రత్యేక పూజలు
- మొదటి వార్డులో ఇంటింటికెళ్లి వివరించిన నాయకులు

నవతెలంగాణ-గండిపేట్

అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని చూసి తిరిగి బీఆర్ఎస్‌ను గెలిపించాలని బండ్లగూడ మేయర్ మహేందర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్ అన్నారు. ఆదివారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఆరెమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి తిరిగి పట్టం కట్టాలన్నారు. కార్పొరేషన్‌లోని మొదటి,





రెండో వార్డుల్లో స్థానిక కార్పొరేటర్ల సమక్షంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. రాజేంద్రనగర్ నియెజకవర్గ అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తోనే సాధ్యమన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. కార్పొరేషన్‌ను ఎమ్మెల్యే అదేశాలతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేను లక్ష మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్‌రెడ్డి, సాగర్ గడ్, అస్లాంబిన్, రవీందర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మాలకిరత్నం, నాయకులు నాగరాజు, వేంకటేష్, పాపయ్యయాదవ్, సయ్యద్ ఖాజా, పాండు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాబోయే రోజుల్లో యువతకు పెద్దపీట వేస్తాం

- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- బీఆర్ఎస్‌లో చేరిన దొడ్ల పహాడ్ గ్రామ యువకులు

నవతెలంగాణ-మాడ్గుల

రాబోయే రోజుల్లో యువతకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని దొడ్లపాడుకు చెందిన మండల టీఆర్ఎస్వి సంయుక్త కార్యదర్శి మట్ట రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని దొడ్లపాడుకు చెందిన దాదాపు 18 మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉడుతల చలమంద గౌడ్, మట్ట వెంకటేష్ బీఆర్ఎస్‌లో చేరిన వారు మట్ట నాగేష్, మట్ట లింగం మట్ట నాగరాజు, ఉడతల మల్లేష్, మట్ట శ్రీశైలం,ఉడతల మహేష్,గజ్జ గణేష్, ఓర్సు శివ, నర్సింగ్ శివ, ఉడుతల శివ,కూన శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలకు మోసపోవద్దు

- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవతెలంగాణ-షాద్‌నగర్

కాంగ్రెస్ మాటలకు ప్రజలు మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీ మాటలకే పరిమితం అవుతుందని, బీఆర్ఎస్ అభివృద్ధి చేసి చూపిస్తుందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం ఎలికట్ట, మొగిలిగిద్ద, పీర్లగూడా, కందివనం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అంటే అభివృద్ధికి మారుపేరని, అలాంటి అభివృద్ధి చేసిన పార్టీని ప్రజలు దూరం చేసుకోవద్దని అన్నారు. 65 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, 10 ఏండ్లు పాలించిన బీఆర్ఎస్ అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని తెలిపారు. కాంగ్రెస్



పార్టీ అధికారంలోకి వస్తే ఎవరు ముఖ్యమంత్రి అవుతారో గ్యారంటీ లేదని, అలాంటిది ఆరు గ్యారెంటీలపై ప్రజలకు ఎలా నమ్మకం ఉంటుందని అన్నారు. హామీలకు నోచుకోని వాగ్దానాలతో ప్రజలను మోసం చేసే పనిలో కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే ప్రజలు మోసపోవడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో



ఎంపీపీ ఖాజా ఇంద్రిస్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ ఎంపీపీలు వన్నాడా ప్రకాష్ గౌడ్, బెంది శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ సహకార సంఘ రాష్ట్ర చైర్మన్ రాజా వరప్రసాద్ రావు, సర్పంచులు సాయి ప్రసాద్ యాదవ్, మోబిన్ ఘోరీ, సాలి, శివ జ్యోతి, మహేష్, మాధవి రంగయ్య, నర్సింలు, రాఘవేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సభావత్ లక్ష్మణ్ నాయక్, నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, సూర్య ప్రకాష్, శంకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



యాచారం మాజీ సర్పంచ్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

- మాజీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
- ఆయన భౌతికకాయానికి పలువురి నివాళి

నవతెలంగాణ-యాచారం

యాచారం మాజీ సర్పంచ్ తేరేటి యాదయ్య అనారోగ్యంతో మృతి చెందడం కాంగ్రెస్‌కు తీరని లోటని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మాజీ సర్పంచ్ యాదయ్య మృతదేహానికి మాజీ ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ భూపతిగల మైపాల్, పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీలకు అతీతంగా పలువురి నాయకులు ఆయన అందించిన సేవలు గుర్తు చేశారు. అనంతరం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం మాజీ సర్పంచ్ తేరేటి యాదయ్య కాంగ్రెస్ అభివృద్ధికి పాటుపడేవాడని గుర్తు చేశారు. ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మస్కు నరసింహ, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల భాస్కర్ గుప్త, ముచర్ల సంపత్, కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధిత పేద కుటుంబానికి అండగా ఉంటాం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి
- మేడిపల్లిలో గోగు కుమార్ మతదేహానికి నివాళి

నవతెలంగాణ-యాచారం

బాధిత పేద కుటుంబానికి తాము అండగా ఉంటామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్త గోగు అచ్చయ్య కుమారుడు గోగు కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రశాంత్ కుమార్ రెడ్డి గోగు కుమార్ మృతదేహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు చిన్న వయసులో అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమైన విషయమని తెలిపారు. ఎల్లవేళలా బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అండగా ఉంటాడని చెప్పారు. ఎంతోమంది పేద కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థికంగా అండగా నిలబడ్డాడని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్దే లక్ష్యంగా పని చేసిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, సర్పంచ్ చిగురంత శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మోరుగు శివలీల, డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ కాజు, మండలి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి
- చాపకింద నీరులా నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్



ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నియోజకవర్గంలోని వేపూర్, తోటపల్లి, ఎలికట్ట, వెంకటాపూర్, కుర్మిద్ద, మార్చాల, వేపూర్ తదితర గ్రామాలలో స్థానిక నాయకులతో ఆచారి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా గత 30 సంవత్సరాలుగా అనేక పర్యాయాలు అలుపెరుగని పోరాటం చేస్తున్న తనను ఒకసారి అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆచారి సమక్షంలో బీజేపీలో చేరారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో ఆచారికి మద్దతుగా స్థానిక నాయకులతో పాటు పార్టీ కార్యకర్తలు, మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీజేపీ నాయకులు, ఆచారి అభిమానులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- 6 గ్యారెంటీలతో ఇందిరమ్మ రాజ్యం స్థాపిస్తాం
- మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్

నవతెలంగాణ-మర్పల్లి



కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో తెలంగాణన్ని దోచుకున్నారని ఇచ్చిన హామీలను మరచి ప్రజలను మోసం చేశారని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మండలంలోని కొంషట్‌ల్లి తదితర గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ దళిత ముఖ్యమంత్రి, నీళ్లు నిధులు నియామకాలు పేరుతో అధికారం చేపట్టిన కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దాలన్నిటిని తుంగలో తొక్కి అధికార దాహంతో అధికారం చేపట్టి త్రిబుల్ వన్ జీవో తో తెలంగాణ భూములను వనరులను దోచుకున్నారని లక్షల ఎకరాలు వారికి వారి బంధువులకు దోచిపెట్టారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 6 గ్యారెంటీ పథకాలతో ఇందిరమ్మ రాజ్యం స్థాపిస్తామన్నారు. రాష్ట్రంలో వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల జిల్లా నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు



బీజేపీలో యువకుల చేరిక

నవతెలంగాణ-కుల్కచర్ల

మండలం పుట్టాపహాడ్‌కు చెందిన 150 మంది యువకులు ఆదివారం బీజేపీ మండలాధ్యక్షులు గాదె మహిపాల్ ముదిరాజ్, యువమోర్చ మండలాధ్యక్షులు గడుసు మహిపాల్ ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీరారెడ్డి, చాకలి బిచ్చన్న, దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్, ఓబీసీ మండలాధ్యక్షులు గుడాల వెంకటేష్, శక్తి కేంద్ర ఇన్‌చార్జి పతంజలి రమేష్, బూత్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోయినీ భీమయ్య,వార్డు సభ్యులు కాటన్‌పల్లి మహిపాల్, మండల ఉపాధ్యక్షులు పెరుమళ్ళ వెంకటేష్‌గౌడ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు మహేష్, కుసుమసముద్రం యాదయ్య, తదితరులు పాల్గొన్నారు



'బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేరు'

నవతెలంగాణ-చేవెళ్ల

బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని.. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు కె ఎస్ రత్నం అన్నారు. ఆదివారం చేవెళ్లలో బూత్ స్థాయి కార్యకర్తలు, శక్తి కేంద్రం ఇన్‌చార్జీలతో ఆయన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ శ్రేణులతో చర్చించారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే యాదయ్య నామినేటెడ్ పదవులు అమ్ముకున్నారని.. పేదల భూములు ఆక్రమించి కోట్ల రూపాయలు వెనకేసుకున్నారని మండిపడ్డారు. యాదయ్య అవినీతి అక్రమాలు, అరాచకాలను కేసీఆర్, కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ చేస్తున్నామని కొన్ని నెలల క్రితం ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య ప్రకటించారని.. ఆ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించారు. పదేళ్ల క్రితం బస్ డిపో కోసం స్థలం సేకరిస్తే ఎందుకు ఇప్పటివరకు నిర్మించలేకపోయారని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అల్లవాడ శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు చేగూరి ప్రవీణ్ రెడ్డి, గుర్రాల మహేశ్వర్ రెడ్డి, శేరి బాల రెడ్డి, కృష్ణ మోహన్, దళిత మోర్చా అధ్యక్షుడు యర్రవల్లి అశోక్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బండారి చంద్రశేఖర్ రెడ్డి, ఉబ్బటి సత్యం, జయసింహ, నల్ల నవీన్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, పెద్దోళ్ల కృష్ణ , నరేష్, దామోదర్ చారి, అల్లాడ అభిషేకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి సేవకుడిలా ఉంటా

బీజేపీ నోముల దయానంద్ గౌడ్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కసారి అవకాశం ఇస్తే అండగా ఉంటానని ఇబ్రహీంపట్నం బీజేపీ అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ప్రభుత్వ నిధులతో చేసిన అభివృద్ధిని, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. వచ్చే ముప్పై రోజులు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు బీజేపీ ముఖ్యమంత్రి కాలేదని బీజేపీని గెలిపిస్తే బీసీ ముఖ్యమంత్రి అవుతారని ప్రజలకు వివరించారు. 70ఏండ్ల కాంగ్రెస్, 10ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో పేదల బతుకులు మారలేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి అరుణ్ కుమార్, కొత్త అశోక్ గౌడ్, పోరెడ్డి నర్సింహ్మా రెడ్డి, గోగిరెడ్డి లచ్చిరెడ్డి, అంజయ్య యాదవ్, యాదగిరి రెడ్డి, నాయిని సత్యనారాయణ, ముత్యాల బాస్కర్, దన్నె బాషయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అంధకారమే

- మున్సిపాలిటీకి బీఆర్ఎస్ హయాంలో నిధుల వరద
- మున్సిపాలిటీలో ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంది
- అభివృద్ధి కొనసాగాలంటే అంజయ్య యాదవ్ గెలవాల్సిందే
- కొత్తూరు మున్సిపాలిటీలో జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-కొత్తూరు

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం అంధకారంలో కూరుకుపోతుందని కొత్తూరు బాతుక దేవేందర్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్రం ఎలా ఉందో ఒకసారి ఆలోచించుకొని ఓటు వేయాలని అన్నారు. 10 ఏండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని అలాంటి అభివృద్ధి కావాలని ఇతర రాష్ట్రాలు కూడా కోరుకుంటున్నాయని చెప్పారు. గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు కొత్తూరుకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీకి నిధులు వరదలా వచ్చాయని అన్నారు.



అభివృద్ధి అలాగే కొనసాగాలంటే మళ్ళీ అంజయ్య యాదవ్ ఎమ్మెల్యేగా గెలవాలని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి పదేళ్లు వెనకకు పోతుందని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ చింతకింది రాజేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సదానంద గౌడ్, గోవింద్ రెడ్డి, కమ్మరి జనార్దన్ చారి, బ్యాగరి యాదయ్య, కర్రోళ్ల లక్ష్మయ్య, జోగు బాలరాజ్, జంగ గళ్ళ శివకుమార్, రవి నాయక్, భాస్కర్ గౌడ్, శ్రీను చారి, ఆంజనేయులు గౌడ్, సిటీ కేబుల్ వెంకటేష్, శంకర్, రవీందర్ యాదవ్, రాఘవేందర్, గణేష్ యాదవ్, రాజు యాదవ్, నరసింహ యాదవ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

లోయపల్లిలో దుమ్ము రేపిన ప్రజా ఆశీర్వాద సభ



- 15 సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-మంచాల

15 ఏండ్ల నుంచి ఇబ్రహీంపట్నం అభివృద్ధి చేసినట్టు, ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు.



శనివారం రాత్రి మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేశ్ అధ్యక్షతన బీఆర్ఎస్ ఆశీర్వాద సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏండ్ల కాలంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, పలు రకాల సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేసినట్టు తెలిపారు. కావున ప్రజలందరూ మరోసారి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎస్.వెంకట రమణారెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏ.చంద్రయ్య, ఎంపీపీ జే.నర్మద లచ్చిరాం, మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత బహదూర్, పీఏసీఎస్ చైర్మన్ బి.పుల్లారెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా, ఏఎంసీ డైరక్టర్ నారి యాదయ్య, ఎంపీటీసీ నర్సింగ్ అనిత వెంకటేష్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు పాల కూర్ల జానయ్య గౌడ్, రమేష్, విద్యార్థి విభాగం మండలాధ్యక్షులు అంగోత ప్రవీణ్ నాయక్ పాల్గొన్నారు.





లక్ష ఓట్ల మెజార్టీతో సబితమ్మ గెలుపు ఖాయం



జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి
లేమూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కందుకూరు

లక్ష ఓట్ల మెజార్టీతో సబితమ్మ గెలుపు ఖాయామని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. ఆదివారం కందుకూరు మండల్ లేమూరు గ్రామంలో సబితమ్మకు ఓటు వేయాలని బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సబితమ్మ గెలవాలని అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబితమ్మ గెలిస్తేనే మన నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ , మెట్రో రైలు వస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీరు, చెరువు కుంటలలో నీళ్లు ఉండడానికి మిషన్ కాకతీయ పథకం రైతులకు ఉచిత విద్యుత్, కల్యాణ లక్ష్మి పథకం, రైతుబంధు, రైతు బీమా, సీఎం కేసీఆర్ కిట్టు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందని తెలిపారు. మంత్రి సబితమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగిలి పరం జ్యోతి, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనత్ రెడ్డి మాజీ సర్పంచ్ ఢిల్లీ గణేష్, నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ చిర్ర సాయిలు, కిసాన్ సెల్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు సురసాని జ శేఖర్ రెడ్డి, నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా అధ్యక్షులు బొక్క దీక్షిత్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సూరసాని శ్రీకాంత్ రెడ్డి, లేమూరు గ్రామ ఇన్‌చార్జి వడ్డేపల్లి రేవంత్ రెడ్డి, ఉప సర్పంచ్ సూరసాని కొండల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎలుక సంజీవ రెడ్డి, ఢిల్లీ శ్రీధర్, గుల్వి జైపాల్, రావిచేట్టి మల్లేష్, గుల్వి జంగయ్య, గండు నర్సింహ రావిచేట్టి ఐలయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

చిల్లర రాజకీయాలు మానుకోవాలి

- ఎవరి ప్రతాపం ఎంతో ఎన్నికల్లో తేల్చుకుందాం
- అధికార దుర్వినియోగానికి పాల్పడింది నిజం కాదా?
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-కేశంపేట

అసత్యపు ఆరోపణలు చేస్తూ, దుష్ప్రచారానికి పాల్పడుతున్న నాయకులు చిల్లర రాజకీయాలను మానుకోవాలని కేశంపేట మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అశోక్ రెడ్డి కన్వెన్షన్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగెం గ్రామానికి చెందిన ఏన్నం భూపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ శివారులోని 176 సర్వేనెంబర్ మా తాతల నుండి వచ్చిన ఉమ్మడి ఆస్తి గత 40 సంవత్సరాల నుండి పట్టా మార్పిడి జరగలేదు.ఈమధ్య ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అధికార దుర్వినియోగంతో పట్టా మార్పిడి చేయించి ఇతరులకు అమ్మడం ఎంతవరకు సమంజసం అన్నారు. అట్టి భూమిపై కోర్టులో కేసులు ఉన్న అవేమీ పట్టించుకోకుండా



దర్జాగా అమ్ముకుంటూ అడ్డు వచ్చిన మాపైన అక్రమ కేసులు పెట్టించలేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, వారి కుటుంబంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ నాయకులు శనివారం పత్రికా ముఖంగా సవాళ్లు విసరడం కాదు దమ్ముంటే చర్చకు సిద్ధం కావాలని ప్రతి సవాల్ విసిరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డిని సంబంధం లేని విషయంలోనికి తీసుకువచ్చి నిందించడం సరికాదన్నారు. జెడ్పిటిసి కుటుంబానికి నాలుగు ఓట్లు కూడా రావని ఎద్దేవా చేయడం కాదు ఎవరి ప్రతాపం ఎంతో జరిగే ఎన్నికలలో చూసుకుందామని సవాల్ విసిరారు. మీపాలనపై విసుకు చెందిన ప్రజలు తిరగబడుతున్నారని దీనికి ఉదాహరణ కేశంపేట గ్రామంలోని యాదవ సంఘం నేతలు ముక్కుమ్మడి రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడమే ఇందుకు ఉదాహరణ అని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డిని రెండు మూతుల పామని అసభ్య పదజాలంతో నిందిస్తున్న నేతలకు ఇదే మాహెచ్చరికని విలువలు లేని స్థానంలో ఎవరు పాతిపెట్టుకొని ఉండరని అన్నారు. హెూదాలు మరిచి నోటికి ఎంత వస్తే అంత మాట్లాడడం మానుకోవాలని బిఆర్ఎస్ నేతలకు సూచించారు. చౌకబారు మాటలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాండ్ర శ్రావణ్ రెడ్డి,భాస్కర్ గౌడ్, రమేష్, వెంకటేష్ గౌడ్, రావుల పెంటయ్య ముదిరాజ్, లింగం యాదవ్, బొజ్జం శ్రీశైలం, మల్లయ్య, బుర్ర యాదగిరి, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పైలట్ పాదయాత్రకు భారీ స్పందన

- అడుగడుగునా జన నీరాజనాలు.. ఘన స్వాగతాలు
- పారాషూట్ నేతలకు గుణపాఠం చెప్పాలి
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు



తాండూరుకు ఏనాడు పట్టించు కోని నాయకులకు, ఎన్నికల కోసం పారాషూట్‌తో వచ్చిన నాయకులకు నియోజకవర్గ ప్రజలకు తగిన గుణపా ఠం చెప్పాలని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని తాతాగుడి, వీరానాగమ్మగుడి, పార్క్, యాదిరెడ్డి చౌక్, అపెక్స్ హాస్పిటల్, సాయిపూర్, ఇందిరమ్మ కాలనీ, ఎమ్మెల్సీ హౌస్, రైల్వే స్టేషన్, మార్వాడిబజార్, బద్రప్పగుడి, గాంధీ చౌక్, నగరేశ్వరీ టెంపుల్, అయ్యప్పనగర్‌లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి వార్డుల సభ్యులు భారీగా మద్దతు తెలిపారు. గల్లీ గల్లీ తిరుగుతూ అందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ తన పాదయాత్రను కొనసాగించారు. వృద్ధులను కలుస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెన్షన్ మరింత పెరగనుందని మేనిఫెస్టోను వివరించారు. అలాగే వికలాంగులను కూలశం అడిగి వారికి కూడా పెన్షన్ పెంచామని తెలిపారు. 'అన్నా నీ వెంటే మేమంతా.. జై రోహితన్నా' అంటూ కేరింతలతో సంబురంగా రోహిత్ రెడ్డి పాదయాత్ర సాగింది. మూడోరోజుతో తాండూరు పట్టణంలోని అన్ని వార్డులు పూర్తి చేశారు. ప్రజలంతా బ్రహ్మరథం పట్టి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తనను మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



1న కల్వకుర్తికి రాహుల్ గాంధీ రాక

నవతెలంగాణ-ఆమనగల్

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ ప్రధాన నాయకులు రాహుల్ గాంధీ నవంబర్ 1న కల్వకుర్తి నియోజకవర్గానికి విచ్చేయనున్నట్టు టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం సాయంత్రం నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్, సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్ తదితరులుతో కలిసి కల్వకుర్తి పట్టణ సమీపంలో ఏర్పాటు చేస్తున్న సభా స్థలాన్ని పరిశీలించారు.



'చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం'

నవతెలంగాణ-చేవెళ్ల



చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేయాలని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి, ఊరెళ్ళ, మల్కాపూర్, ముడిమ్యాల్ తదితర గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని తెలిపారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నెల రోజులు కాంగ్రెస్ కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్దన్‌రెడ్డి, సురేం దర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పడాల ప్రభాకర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, నాయ కులు ప్రభాకర్, పాండు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు మద్దెల శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

'మీ ఇంటి బిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదించండీ'

నవతెలంగాణ-చేవెళ్ల



'మీ ఇంటి బిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదించండీ' అని చేవెళ్ల ఎం పీపీ మల్గారి విజయలక్ష్మి రమణా రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మాలతి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలంలోని కేసారం గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చేవెళ్ల మండల కేంద్రంలోని రంగారెడ్డి కాలనీ సీపీఐ కాలనీ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్యను గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించి మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని అన్నారు. అభివృద్ధిలో దూసుకు పోతున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆగం చేయాలనే కుట్ర చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట రంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, ఆయా గ్రామాల సర్పంచులు రహిమాబేగం, లక్ష్మి సత్యనారాయణ, భీమయ్య, మల్లారెడ్డి, ఎంపీటీసీలు సత్యనారాయణ చారి, పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాల్ రాజ్, మాజీ వైస్ ఎంపీపీ శివానందం, రామన్నగూడ గ్రామ సర్పంచ్ నడిమొళ్ల లావణ్యశంకర్, మల్లారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, దామరిగిద్ద గ్రామ సర్పంచ్ వెంకటేశం గుప్తా, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, డైరెక్టర్లు కష్ణ, మాజీ డైరక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, నాగార్జునరెడ్డి, మాణిక్యరెడ్డి పాల్గొన్నారు.



దొరల పాలనకు బుద్ధి చెబుదాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి
- కాంగ్రెస్‌తోనే అభివృద్ధి
- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ -కేశంపేట

తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతుందని, ఈ అరాచక పాలనకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుదామని షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల అధ్యక్షుడు గూడ వీరేశం ఆధ్వర్యంలో మంగలిగూడ, బైర్ ఖాన్‌పల్లి, కోనాయిపల్లి, సంతాపూర్, పాట్టీగడ్డ గ్రామాలలో ఎన్నికల ప్రచార హెూరు కొనసాగింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కొనసాగుతున్న నరకాసుర పాలనను ఓటు అనే ఆయుధంతో అంతమొందిద్దామన్నారు.



రాష్ట్రం, షాద్‌నగర్ నియోజకవర్గంలో కొనసాగుతున్న కుటుంబ పాలనను ఇంటికి సాగనంపుదామన్నారు. ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. మాజీ ఎమ్మెల్యే చెలపల్లి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల బలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే నేడు రాష్ట్రంలో తాగుబోతు ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాలతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. శంకర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు జగదీశ్వర్, యాదయ్య యాదవ్, తుమ్మల గోపాల్‌ముదిరాజ్, శ్రీధర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, రావుల పెంటయ్య ముదిరాజ్, రమేష్, సురేష్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, విజయరెడ్డి, గిరియాదవ్, రూప్లానా యక్, కుమార్ యాదవ్, అంజయ్య, అఖిల్, నరేంద ర్, కిష్టయ్య అశోక్‌రెడ్డి, నరసింహారెడ్డి, జంగయ్య, కిషన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆరోగ్య రెడ్డి పాల్గొన్నారు.